ఆదివారం

ప్రజాశక్తి

సెప్టెంబర్ 12, 2004

హ్యాపీ బర్త్‌డే

(12-9-2004
నుంచి
18-9-2004
వరకు)

అశ్విన్ రెడ్డి
8సం॥, 12.9.1996
వీణ-అశోక్‌రెడ్డి
హనుమాన్‌నగర్-ఆదిలాబాద్

నగునూరి నీరజ్
2సం॥, 12.9.2002
రజని-మురళి
మందమర్రి-ఆదిలాబాద్

సూదా నాగజ్యోతిశ్రీ
10సం॥, 12.9.1994
బసవమ్మ-శివనాగేశ్వరరావు
మంచాల-గుంటూరు

ఎస్. తరుణ్ కుమార్
2సం॥, 12.9.2002
సునీత-విజయ్‌కుమార్
చెన్నేకొత్తపల్లి-అనంతపురం

బాపన పల్లి నందిని
2సం॥, 13.9.2002
అన్నపూర్ణ-శ్రీనివాసరావు
మంగళగిరి-గుంటూరు

టి.లావణ్య
2సం॥, 13.9.2002
అనిత-రాజు
బాబానగర్-రంగారెడ్డి

ఎ.దివ్య
సెప్టెంబర్-14
లక్ష్మీకుమారి-శ్రీనివాస్
కురుపాం-విజయనగరం

సామ వినయ్‌రెడ్డి
సెప్టెంబర్-15
శైలజ-ఉపేందర్‌రెడ్డి
కోటపహాడ్-నల్లగొండ

కర్నె మంజీత్‌బాల
3సం॥, 15.9.2001
సరస్వతి-శ్రీహరి
కొల్లాపూర్-మ॥నగర్

శ్రావణి
9సం॥, 15.9.1995
శైలజ-శివరాములు
జనగాం-వరంగల్

అభిషేక్
1సం॥, 15.9.2003
అనూరాధ-సత్యనారాయణ
కూర్మన్నపాలెం-విశాఖపట్నం

జి.నవ్యశ్రీ
5సం॥, 15.9.1999
వేదవతి-నాగరాజు
శాంతిపురం-చిత్తూరు

హేమంత్ కుమార్
సెప్టెంబర్-16
నాగమణి

మణిదీప
3సం॥, 16.9.2001
సరిత-నాగేష్
పులిమామిడి-రంగారెడ్డి

అపర్ణ
2సం॥, 16.9.2002
శ్రీశాంతి-శ్రీనివాస్
కోటిలింగాల పేట-రాజమండ్రి

నరేష్
సెప్టెంబర్-17
మంగయ్య
కోటపహాడ్-నల్లగొండ

వి.కరుణ్
2సం॥, 17.9.2002
జ్యోతి-వరప్రసాద్
విజయవాడ

చిన్నతల్లి
1సం॥, 18.9.2003
నాగమణి-అబ్బులు
బలుసులపేట-తూ॥గో

వట్టికొండ స్ఫూర్తి
6సం॥, 18.9.1998
ఉష-వెంకటరావు
వైరా-ఖమ్మం

జె. కవిత
3సం॥, సెప్టెంబర్-2001
సువర్ణ-స్వామి
మలక్‌పేట-హైదరాబాద్

కె.చిన్న
2సం॥, సెప్టెంబర్-2002
సుజాత-రామ్‌కోటి
మలక్‌పేట-హైదరాబాద్

కె. పవన్‌తేజ
1సం॥.సెప్టెంబర్-2003
అమరావతి-శివరాం
కల్వకుర్తి-మ॥నగర్

వి. సాయినాథ్
4సం॥.సెప్టెంబర్-2000
శాంతమ్మ-యాదయ్య
పటాన్‌చెరు-మెదక్

ఎమ్‌డి. సయిఫ్
1సం॥.సెప్టెంబర్-2003
ఆశతరనం-సాదిక్
ఫలక్‌నుమా-హైదరాబాద్

ఎమ్‌డి. సమీర్
3సం॥.సెప్టెంబర్-2001
ఆశతరనం-సాదిక్
ఫలక్‌నుమా-హైదరాబాద్

వెలమల శ్రావణి
9సం॥.సెప్టెంబర్-1995
రోహిణి-రమణ
రణస్థలం-శ్రీకాకుళం

రీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం



కవర్‌స్టోరీ ఆసక్తికరం

22వ తేదీ ఆదివారం అనుబంధం "విదేశీ ఉపాది కేంద్రాలు" కవర్‌స్టోరీ చదివాం. రకరకాల మోసపూరిత కన్సల్టెన్సీ సంస్థలు పుట్టగొడుగుల్లా ఉద్భవించాయి. నిరుద్యోగ యువత విదేశీ ఉద్యోగ వ్యామోహంలో పడి, ఈ సంస్థల మాయాజాలంలో పడి ఎట్టా మోసపొయ్యేదీ వివరించారు. ఇలాంటి ప్రభుత్వ అనుమతిలేని కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థలను నియంత్రణ చేయడం ఎంతైనా అవసరం. ఆరోగ్యం పేజీలో స్థూలకాయం వల్ల వచ్చే వ్యాధులు- తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార విషయాలు చాలా చక్కగా వివరించారు. బాగుంది.

- జొన్నాడ వెంకటేశ్వరరావు,
చల్లపల్లి, కృష్ణాజిల్లా

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలు కన్సల్టెన్సీ సెంటర్లుగా ఎలా చేంజ్ అవుతున్నావో తదితర విషయాలు గూర్చి తెలుసుకున్నాము. 'బొజ్జలతో భలే కష్టాలు' ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాము. టూరిస్టుగైడ్ బాగుంది.

- కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, వరంగల్‌జిల్లా

కవర్‌స్టోరీ అత్యంత ఆసక్తితో చదివింపజేసింది. ఎలా మోసం చేస్తున్నాయో చదివి విస్తుబోయాం. జీవనశైలిలో 'స్టార్‌వార్స్' కూడా నచ్చింది. స్థూలకాయం రాకుండా చిట్కాలు ఆచరణాత్మకంగా ఉన్నాయి.

- ఎం డి ముస్తఖీమ్,
కొల్లాపూర్, మహబూబ్‌నగర్‌జిల్లా

'కార్టూన్ కదంబం' లో మేఘమథనంపై వ్యంగంగా చిత్రీకరించిన కార్టూనిస్టుగార్ని అభినందిస్తున్నాను. ఈ సంచిక అతి ముఖ్యవిశేషం కవర్‌స్టోరీ. ముగింపులో, "ఇలాంటి సంస్థల తిమింగలాల బారిన పడకుండా నిరుద్యోగులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే" అన్న హితవు చాలా బాగుంది.

- సిరిపురపు సంపూర్ణచంద్రిక,
ఎనికేపాడు, కృష్ణాజిల్లా

విదేశీ ఉపాది కేంద్రాలు వ్యాసంలో కట్నం కోసం అదనపుఅర్హతగా అక్కడకు వెళ్ళుతున్నారని చక్కగా రాశారు.

- రణబోతు వీరారెడ్డి, జెర్రిపోతులగూడెం

విదేశీమోజులో ఉద్యోగాలకు ఎగబడుతున్న తరుణంలో కవర్‌స్టోరీ, మహాలయ అమావాస్య-కథ, స్థూల కాయం-బొజ్జ, జలసౌందర్యాల కేరళ వ్యాసం బాగున్నాయి.

- చిప్పాడ ఉమామహేశ్వరరావు, కురుపాం

ఆలోచింపజేసిన కథ

తరాలు మారుతున్న కొద్దీ అంతరాలు మారుతున్న వైనాన్ని "మహాలయ అమావాస్య' కథ రచయత చక్కగా చెప్పారు. ఆస్తులూ అంతస్తులు అనే అగాధంలో మునిగి పోతూ, ప్రేమ-అభిమానాలకు దూరమౌతున్న వైనానికి కారణం ఏమిటో అందరూ తీవ్రంగా ఆలోచించాల్సిన విషయాన్ని కథ ఎత్తిచూపింది.

- పి లక్ష్మీసుధ, భానుమూర్తి, విశాఖపట్నం

టూరిస్టుగైడ్

జలసౌందర్యాల కేరళ వ్యాసంలో కొబ్బరి అనే అర్థం వచ్చే 'కెరా' అనే పదంనుంచి కేరళ అనే పేరు వచ్చిందని, అక్కడ పడవ పందాల చాలా ప్రసిద్ధిగాంచినవని, అది అక్కడి ప్రజల వినోదక్రీడగా భావిస్తారని ఈ విషయాలు కూడా చేర్చితే సమగ్రంగా ఉంటుంది. రియల్‌స్టోరీలో వందేమాతరం ఆల్బమ్ గురించి చాలా బాగుంది.

- శివాల శ్రీనివాసరావు, ఆముదాలవలస

ఆచార్య తిరుమల

కవితాలోకానికే చక్రవర్తిగా ఎన్నో అవార్డులకు అవార్డుగా నిలిచిన తిరుమల రామచంద్రగారు నేడు మనమధ్య లేకపోవడం విచారకరం. శత్రువుపై యుద్ధం రచన చాలాబాగుంది. స్నేహల్ ఠక్కర్ కు రాష్ట్రపతి స్వీయగ్రంథాన్ని అంకితమివ్వడం నిజంగా దేశానికెంతో గర్వకారణం.

- మేడూరి సత్యనారాయణ, తిరువూరు



పుష్కరాలపై బాగుంది

29వ తేదీ కవర్‌స్టోరీగా "తెలుగువేణి-కృష్ణవేణి" పుష్కరాల టైంకి బాగా అందించారు. చాలా చక్కగా, విపులంగా రాసిన హెచ్ రమేష్‌బాబు, యు రామకృష్ణగార్లకు , ప్రచురించిన ఎడిటర్‌గారికి మా పుష్కరశుభాకాంక్షలు. ముఖచిత్రం కడు రమ్యంగా అత్యంత ఆకర్షణీయంగా ఉంది. "ఏరుదాటాకా" కథ చాలా బాగుంది. కామెర్లు గురించి రాసిన డా॥పి దక్షిణామూర్తిగారికి హాట్సాఫ్.

- మీ పాఠకుడు సిహెచ్ ఉమ

తెలుగువేణి కృష్ణవేణి ముఖచిత్రం చాలా అద్భుతంగా ఉంది. రియల్‌స్టోరీ శత్రువుపై యుద్ధం, కామెర్ల పై డాక్టరుగారి వ్యాసం, పంచతంత్ర కథలు చాలా బాగున్నాయి.

- శ్రావణి, హుజూరాబాద్

- తడక్ గణేష్‌కుమార్, భూదాన్‌పోచంపల్లి

ఏరుదాటాక...

ఆ కథ చాలా బాగుంది. మానవసంబంధాలను స్వార్థం, డబ్బు ఎలా విచ్ఛిన్నం చేస్తుందో వివరంగా రాసేరు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ మానవసంబంధాలను మరింత దూరంచేస్తున్నాయి. మనిషికి కావాల్సింది కూడు, గుడ్డ, గూడు. అంతేగానీ కంప్యూటర్లు కాదు. సుబ్బారెడ్డి లాంటి వ్యక్తులు చాలామంది తారసపడుతున్నారు.

- వి ఆంజనేయులు, టి కొప్పెరపాడు, ప్రకాశంజిల్లా

- పైడా ఈశ్వరరావు, మింది, విశాఖజిల్లా

వేషమహిమ...

వేషం చూసి మోసపోవడం–

అనాదిగా జరుగుతున్న పాతకథే!

మెళ్ళో రుద్రాక్షమాల వేసుకుని చేత్తో జపమాల తిప్పుతున్నంత మాత్రాన సదరు వ్యక్తి సాధు చక్రవర్తి అనుకోడానికి వీల్లేదు!

చొక్కాకింద కత్తి దాచుకుని –

ఓం శాంతి శాంతిః అని శాంతి మంత్రాలు చదివేవాడు చాలా సులువుగా గొంతులు కోయగలడు!

వేషం కట్టినంత మాత్రాన–

సొంతగుణం ఎందుకు మారుతుంది?

అతను మర్డర్లు చేయడంలో చేయి తిరిగిన మొనగాడే కావచ్చు. అంతమాత్రాన కత్తి చేత్తో పట్టుకుని పొడుస్తానంటు వీధులు తిరుగుతూ వీరంగం చేస్తుంటే రూలొప్పుకోదు!

జనం పదిమందీ అతనికి అడ్డం పడతారు!

అతని కాళ్ళూ చేతులు కట్టి పోలీసులకు ఫోన్ కొడతారు!

అదే మర్డర్ల మనిషి మొహాన నామాలు దిద్దుకుని హరిభజన చేసుకుంటో సత్యంగారిల్లెక్కడని అడిగితే – సాక్షాత్తూ సత్యం గారినే తీసుకొచ్చి అతనికప్పగించి పుణ్యం కట్టుకుంటారు!

ఆనక –

సత్యంగారు చంపబడ్డారని తెలుస్తుంది!

చంపిందెవరో శేష ప్రశ్నగా మిగిలిపోతుంది!

గ్లాసులో విషం పోసి – తాగు అని కళ్ళెర్ర చేస్తే – ప్రాణరక్షణ కోసం పెనుగులాట ప్రారంభమవుతుంది. ఊపిరున్నంత వరకు ప్రతిఘటన ఊపందుకుంటుంది!

పాలగ్లాసులో విషం కలిపి –

'తమ కోసమే' అని ఎంతో వినయంగా ఆ గ్లాసుని మన చేతుల్లో పెట్టి – తాను చేతులు కట్టుకు నిలబడినప్పుడు – మన మనసు పులకరిస్తుంది! తాక్కపోతే తప్పవుతుందని అంతరాత్మ హెచ్చరిస్తుంది!

అంచేత... గ్లాసెత్తి...

గొంతులో పోసుకుంటాం!

ఇదంతా ఏమిటి? వేష మహిమ! ✤

ఈ సంచికలో . . .

ఓరా! . . . 3
కార్టూన్ కదంబం... . . . 4
కవర్ స్టోరీ . . . 6
బాలల కథ . . . 11
బాలనేస్తాలు . . . 12
ఇంతిసంగతులు . . . 16
ఆరోగ్యం . . . 18
పుస్తక పరిచయం . . . 20
జీవనశైలి . . . 22
కళాసాహితి . . . 23
న్యాయసలహాలు . . . 24

ఇంకా...

పర్యవస్థ

కథ .. 9

అంధుల పొదుపు

రియల్‌స్టోరీ ... 14



కొపిన సంరక్షణం

కచేరి . . . 17



అద్భుత అందాల అమర్‌నాథ్

టూరిస్ట్‌గైడ్ . . . 21

ఎనీ టైమ్ అక్షింతలు



దేవుడికి పూజలుచేసి, నైవేద్యం పెట్టి, కొబ్బరికాయ కొట్టి శఠగోపంతో ఓ దీవెనందుకోవడానికిక ఊళ్ళూపూళ్ళూ పట్టక్కర్లేదు. తిరుపతెంకన్నకు ఏడుకొండలూ ఎక్కి తలనీలాలు సమర్పించి రాడానికి, 'తిరుపతి-హౌరా', 'పూరీ-తిరుపతి' ఎక్స్‌ప్రెస్‌ల్లో టిక్కెట్లు దొరుకుతాయో లేదోనని పరేశాన్ కానక్కర్లేదు. శలవు దొరుకుతుందో లేదోనని గాభరా పడక్కర్లేదు. మన క్రెడిట్ కార్డు పెడితే డబ్బులు కక్కే మిషన్ 'ఎటియం' లలో అలాంటేర్పాట్లు చేసిపెట్టార్ట ! వాటిని "ఎనీ టైమ్ బ్లెస్సింగ్సూ"(ఎటిబి) అనాల్ట ! ఆ ఎటిబి డబ్బాకి కళ్ళుమూసుకుని దణ్ణంపెట్టి, ఎన్ని...ఎలాంటి... దీవెనలు కావాలో అన్నిసార్లు మీటనొక్కడమే! వీలైతే ఆ ఏటీబీ చలువద్దాల గది బయట దేవస్థానపు ఆస్థాన క్షురకులను కూడా డెప్యుటేషన్ మీద నియమించగల్గితే తలనీలాలు కూడా తీయించుకుని, ఓ మీటనొక్కితే ఆ మొక్కుకూడా డిపాజిట్ రూపేణా తీర్చేయొచ్చు. హుండీలలో పడేట్టు దక్షిణలకూ్కడా వేరే మీటలు ప్రత్యేకముగా ఉంటాయట ! ఇనిస్టెంట్ పూజలు...ఆన్‌లైన్ దీవెనలు...కొరియర్ ప్రసాదాలు !!! సర్వం మార్కెట్టుమయం అని ఊరికే అనలా...!

"ఆ సాయంత్రం... రాక్సీలో నార్మా షేరర్/ బ్రాడ్వేలో కాంచనమాల ! / ఎటకేగుటో సమస్య తగిలిందొక విద్యార్థికి" అని ఓ ధర్మసందేహానికి కవిత్వమల్లాడు శ్రీశ్రీ. మన ఢిల్లీ విద్యార్థులకీ అలాంటి మహాడౌటే వచ్చిపడింది మొన్న. మన దేశ రాజధానిలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఒక స్టూడెంటు యూనియన్‌వారేమొ ఎంపీ సచిన్ పైలెట్‌గారి ఉపన్యాసాన్నేర్పాటు చేశారు. మరో యూనియన్‌వారేమో ఇటీవల అమెరికాలో సంచలనంరేపిన మైఖేల్ మూర్ సినిమా "9/11 ఫారన్‌హీట్" అనే సినిమా ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎటెళ్ళాలా అని తెగ మధనపడిపోయారా కాలేజీ కుర్రకారు. కుర్రతనపాకర్షణ ఆఖరికొక పరిష్కారం చూపిందిట! ఎంపీ మహాశయులకు ఆహ్వానం పలికే కాలేజీ గర్ల్స్ ఉన్న వైపుకే అందరూ వెళ్ళారు. కాస్సేపాగాక ఆ గర్ల్స్ మైఖేల్‌మూర్ సినిమా వైపుకి తరలంగానే పొలోమని అందరూ అటే....!

ఎటు వెళ్దాం... ఏం చూద్దాం...?!

స్టేషన్ చిలుక పలుకులు

"ఉర్రే...పులీసూ...కూసంత నోరు సరిచేసుకోరా భడవా" అనంటోందా చిలుక. పోలీస్టేషననంగానే అక్కడి పోలీసుల ప్రవర్తన, వారి భాష ముందుగా గుర్తొచ్చేస్తుందెవరికైనా! వారి నోటి తిట్లకు సాజూ అనే పాత నేరస్తుడి చెవులు ఎంతగా వాచిపోయాయో గాని వాడు రిలీజై పోతూ ఆ స్టేషన్‌చిలుకకు కొన్ని మాటలు నేర్పి తన కోపం తీర్చుకున్నాడు. మిట్టూ అనే ముద్దుపేరుగల ఆ మైనా చిలుక, కేరళలోని మళయింకిజు పోలీస్‌స్టేషన్ పోలీసుల పెంపుడు చిలుక. ఓ సంవత్సరకాలంగా ఆ స్టేషన్‌లో ఉంటోంది. అదే స్టేషన్‌లో సాజూ అనే వాడు అరెస్టయి కొన్నిరోజులపాటు ఉండి మురికితిట్లు తిన్నాడు. ఆ కోపంతో ఆ మిట్టూ మైనా కి ఆ మాటలు నేర్పిపోయాడుట!

కార్టూన్ కదంబం

మైనారిటీల కోసమట
ఆదాబ్ ఆదాబ్!
గెలిచేదాకా గడ్డం గీయను —బాల్‌ఠాక్రే

సోరెన్‌కు షరతులతో బెయిల్



వీధి పేరు చెబితే వెళ్తానంటున్నాడు సార్!
అనంత హత్యలను అడ్డుకునేందుకు వీధి పోరాటాలు —దేశం

SPEAK ENGLISH FLUENTLY

K.V.R. B.Com., B.L., (Director)

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!



6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను. — జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్స్‌తో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు 4. మలయాళం స్పీకింగ్ కోర్సు ... ఇలా 12 భారతీయ భాషలు (12 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు. 2. సీక్రెట్ మ్యాజిక్ కోర్సు 3. జెంట్స్ ఫిట్నెస్ కోర్సు. 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు. 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు. 6. యోగా కోర్సు. 7. పా 'మిస్టర్' కోర్సు. 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు. (8 ఇన్ 1 పాకెట్ సైజులో) గిఫ్ట్ పుస్తకాలు సైజు 9 cm X 11 cm లోనూ, కోర్సు మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. *ఈ ఇంగ్లీష్ కోర్స్ తర్వాత మరో నాలుగు నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు అతి తక్కువ నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న ఎలాంటి నిబంధన లేదు.

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు



నెల్లూరులో ఒక్కరోజులో స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించి రికార్డ్ సృష్టించిన ప్రోగ్రామ్‌లో కె.వి.ఆర్.

ఇలాగే విజయవాడ, తిరుపతి, ఒంగోలు, కడప, ఏలూరు, చిత్తూరు, నల్గొండ తదితర పట్టణాల్లో కూడా నిర్వహించి రికార్డ్ సృష్టించారు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

3047

SINCE 1990

KVR INSTITUTE

Award Winner

ఉచితం! రూ.100/-లు విలువచేసే 'మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు' (సింపుల్ ఇంగ్లీష్‌లో)

No.76(S), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ఒక నెల కె.వి.ఆర్. ఇంగ్లీష్‌కోర్స్, అడిషనల్ బుక్స్, కోర్స్‌కు ఉపయోగపడే పేపర్ చార్ట్స్, 25 గిఫ్ట్‌పుస్తకాలు, 'కష్టమైన ఇంగ్లీషు - సులభమైన కిటుకులు' పాకెట్ సైజు పుస్తకం మరియు ఉచితంగా ఇచ్చే వంద రూ.ల విలువచేసే మెమరీ ఇంప్రూవ్‌మెంట్ కోర్సు ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు (400/- +సర్వీస్ టాక్స్ రూ.41/- కలిపి) మొత్తం రూ.441/- లు పైకం చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [ ]

STD CODE: .... Phone No .... / Cell No. ....

ఇంకా ఈజీ:

HYDERABAD: Cell No. 9440 283825, 9440045542.
CHENNAI:Ph:0-9282107404,044-33302010 (24 గంటలు)

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు స్వల్పమాత్రమే కనుక చెన్నైకి ఫోన్ చేసి కూడా కోర్సు పొందవచ్చును.

పై నెంబర్లలో ఏ ఫోన్‌కు అయిన మీ అడ్రస్ చెప్పండి. కోర్స్ వి.పి.పి.లో పొందండి.

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ●HYDERABAD: Ameerpet: Ph: 30913546. Uppal. Ph: 27202461. ● NELLORE: Ph: 2342347. ●CHITTOOR: Ph: 229821. Cell: 9440078539.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా కేంద్రాలలోనూ మా ఫ్రాంచైజీలు ఇవ్వబడును. ఉత్సాహమున్నవారు మాతో సంప్రదించగలరు.

ఇము పేరూ, ఆ పక్షి మనకు కొత్త పరిచయమే. ఓ అపురూపమైన పక్షి వ్యాపార సరుకుగా పరిచయం కావడం విచారకరం. వెబ్‌సైట్ వీధులలో ఈకకు ఈక, తోలుకితోలుగా మెనూ వేయబడ్డ హాట్ డిష్‌గా పరిచయం కావడం విషాదకరం. యాహూ,గూగుల్,హాట్ తదితర వెబ్‌పేజీలను తెరిచి మనకు కావాల్సిన డీటెయిల్స్‌కోసం క్లిక్‌చేస్తే, "అమ్మ... ఆశ... అప్పడం... దోశె... అంతతేలిగ్గా చెబుతానా...ఇదుగో కస్టమరూ...ఫలానా యి-మెయిల్‌కి ఆర్డరివ్వు" అనొస్తుంది. తనకన్నా ఎత్తూ, బరువు ఉన్న ఇముని మనిషి తన సంపాదనగా పిడికిట్లో ఇముడ్చుకోవాలని ఎంత చూస్తున్నా, ఇంకా ఇమడటంలేదు. కానీ ఒకనాటి జోడిపి గొర్రెల్లా, మొన్నటి ఆస్ట్రేలియా కుందేళ్ళలా, నిన్నటి టైగర్రొయ్యల్లా నేడు ఇము ఫారాలు కాసుల ఆశలు రేపెట్టుతున్నాయి. ఒకవేళ పైదేశాల వ్యాపార ప్రయోగాల కోసం మనలాటి దేశాల్లోని ఇము పెంపక కేంద్రాల ప్రయోగాలు కూడా కావచ్చు! ఎగరలేని ఈ ఇముపక్షి పై ఆకాశమంత ఎత్తు ఎగిరిన మానవుని ఆశ గురించి ఓ ఆసక్తికరమైన కథనం ఈ వారం కవర్‌స్టోరీగా అందిస్తున్నాం.

ఆహా... ఇము!

ఆశలపై నీళ్ళు చల్లకు

అమృత

ఒక్క రోజు వయసున్న ఇముపిల్ల ఖరీదు... నాలుగు వేల రూపాయలు!

గుంటూరు జిల్లాలో ఇము ఫామ్ ఫెన్సింగ్‌కు పది లక్షల రూపాయలు ఖర్చు చేశారు!!

ఇము మాంసమే కాదు, రాలిపోయిన బొచ్చు కూడా ఖరీదే. పౌను 40 డాలర్ల చొప్పున కొంటారట!!!



విచిత్రంగా ఉందికదూ... ఇముపై కొన్ని అభూత కల్పనలు ఉన్నప్పటికీ దీన్ని సిరులు పంటగా చెప్పుకోవటంతో రాష్ట్రంలో ఇబ్బడి ముబ్బడిగా ఫామ్స్ ప్రారంభిస్తున్నారు. ఇము అంటే ఇంటి ముంగిట నిలిచిన లక్ష్మీదేవిగా కొందరు వర్ణిస్తున్నారు. ఇము ఫామ్ ప్రారంభిస్తే సిరుల పంట పండుతుందంటున్నారు. దీని జీవిత కాలం 25 నుండి 30 సంవత్సరాలు ఉండటమే ఇందుకు కారణం. ఏడాదికి సుమారు 25 గుడ్లు పెట్టటంతో వాటిని పొదిగించి పిల్లలు చేయిస్తే ఒకొక్క పిల్ల నాలుగు వేల రూపాయల ధర పలుకుతుందనేది మరో కారణం. కొబ్బరి, మామిడి, యూకలిప్టస్ వంటి తోటలలో ఈ ఇము పక్షుల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీని వలన రెండందాలా లాభం. ఇక మొదటి మూడు నెలల్లో ఒక్క ఇము పక్షికి 15 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ప్రతినెల 500 రూపాయలు తిండి ఖర్చవుతుంది. దీనిపై ఇంత ఖర్చు పెట్టినా దీని ఇతర అవయవాల అమ్మకాలతో విపరీతమైన లాభాలు గణించవచ్చనే ఆశతో ఎక్కువ మంది ఈ వ్యాపారం చేయటానికి పరుగులు తీస్తున్నారు. కానీ మార్కెట్ సౌకర్యం లేక చివరకు ఎలా దారితీసిందో చూడండి...

కోళ్ళ ఫామ్స్ మాదిరి గతంలో కుందేళ్ల ఫామ్స్, గొర్రెల ఫామ్స్ వచ్చాయి. కుందేళ్ళ ఫామ్స్ ఎంత విస్తృతంగా రాష్ట్రమంతటా వ్యాపించాయో, అంతే స్పీడుతో మూతపడ్డాయి. ఇక గొర్రెల ఫామ్స్ విషయానికి వస్తే, కొంత మంది వ్యక్తులు ఫామ్స్ ఫలానా చోట ప్రారంభిస్తున్నాం. గొర్రెపై పెట్టుబడి పెట్టి లక్షలు పొందండని అమాయకులను ప్రలోభపెట్టారు. అప్పట్లో ఎక్కువ మంది ఇటువంటి ఫామ్స్‌కు నెల్లూరు జిల్లాను కేంద్రంగా ఎంచుకుని ప్రకటనలు చేశారు. అక్కడి వాతావరణం గొర్రెల ఎదుగుదలకు అనుకూలంగా ఉందనీ, సిరులు పంట పండుతుందని చెప్పారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఈ రంగంలో భాగస్వాములు కావటంతో విపరీతమైన పబ్లిసిటీ

ఇము ఎగరలేని పక్షి. సరీసృపాల జాతి (రెప్టేలియా)కు చెందినది. ఎగరలేని పక్షి ప్రస్థావన వస్తే ముందుగా గుర్తొచ్చేది ఆస్ట్రిచ్. దీన్నే నిప్పుకోడి అంటారు. దీనికి ప్రమాదం సంభవిస్తే తలను ఇసుకలోదూర్చి తనను ఎవ్వరూ చూడలేదనుకుంటుంది. కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగినట్లు... అన్న సామెత మనకు ఎంత ప్రాచుర్యమో, ఆస్ట్రేలియాలో 'ఇసుకలో తలదూర్చి నన్నెవ్వరూ చూడ్డంలేదు' అనుకుంటే పొరపాటే అనేది అక్కడ ఆస్ట్రిచ్‌పై సామెతగా మారింది. ఇము, ఆస్ట్రిచ్ కాక, న్యూగియాకు చెందిన కసోవరీ, న్యూజిలాండ్‌కు చెందిన కివి, దక్షిణ అమెరికాకు చెందిన రీ కూడా ఎగరలేని పక్షులే.

అయ్యింది. ఈ విధంగా గొర్రెల ఫామ్స్‌పై భ్రమలు పెంచిన పెద్దమనుషులు పెద్ద మొత్తంలో డబ్బు రాబట్టుకున్నారు. చివరకు మోసపోయింది మాత్రం సామాన్య ప్రజలు. ప్రస్తుతం ఇము ఫామ్స్ గురించి అదేవిధమైన పబ్లిసిటీ జరుగుతోంది.



ఇము - ఇంతని చెప్పలేము

ఇము అతి ఖరీదయిన పక్షే కాకుండా, దీని ప్రతి అవయవమూ చాలా విలువైంది. దీని చర్మం పలుచగా, బలంగా ఉండటం వల్ల బూట్లు, వ్యానిటీ బ్యాగులు వంటివి తయారుచేస్తారు. ఒక్కో పక్షి నుండి 8-12 అడుగుల చర్మం వస్తుంది. ఒక చదరపు అడుగు రూ 1500 విలువైంది. ఈ పక్షి వీపుపై నుండి లభించే కొవ్వు నుండి నాలుగు లీటర్ల ఆయిల్ వస్తుంది. గాయాల మచ్చలు వంటి వాటిని మాయం చేయడం, చచ్చుపడిన నరాలు పునరుజ్జీవింప చేయడటానికి, నొప్పులకు ఈ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుందని చెపుతున్నారు. దీని ఖరీదు ఒక లీటరు రూ. 5000 పైనే ఉంటుంది.

ఇము పక్షులకు 22 నెలలు నిండితే పరిపక్వానికి వచ్చినట్లే. అంటే మార్కెట్టులో వేలాడగట్టి "భలేమంచి చౌకబేరము... సమయమున్ మించినన్ దొరకదీ ఇము మాంసము" అని పాడొచ్చు. కోతకు పని పెట్టొచ్చు. అప్పటికి వీటి బరువు దాదాపు 40 కిలోలు ఉంటుంది. దీని మాంసంలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం, ప్రోటీన్ల శాతం ఎక్కువ కావటంతో ఆరోగ్యం కోరే మహాజనులకు చాలా మంచిదని, అందువల్ల డిమాండ్ ఉందని చెపుతున్నారు. అయితే రాష్ట్రంలో ఎనిమిది సంవత్సరాల నుండి ఫామ్స్ నడుపుతున్నవారు కూడా ఇప్పటికీ మాంసాన్ని మార్కెట్ చేయటానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదు. ఇదే అంశంపై మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్ నగర్‌లో 50 ఎకరాలలో మూడు సంవత్సరాల కిందట ఫామ్‌ను ప్రారంభించిన జివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ... "ప్రస్తుతం చెన్నై, హైదరాబాద్ సిటీలోని ధాబాలకు మటన్ సప్లై చేస్తున్నాం. ఫైవ్‌స్టార్ హోటళ్ళ డిషెస్‌ల్లో పిజ్జా, బర్గర్ ఐటమ్స్ ఈ మాంసంతో చేస్తున్నారు. గతంలో కేజీ 350 రూపాయలు అమ్మగా ప్రస్తుతం 275 రూపాయలకు అమ్ముతున్నాము. త్వరలో దాన్ని 200 చేయాలని ఉంది". రాష్ట్రంలో ఒకటి రెండు ఫామ్స్ తప్పించి అన్ని ఫామ్స్‌లోనూ ఇము పిల్లలను అమ్ముతున్నారే తప్ప మాంసం అమ్ముతున్నామని చెప్పిన వారు లేరు. ఇదే అంశాన్ని హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం పౌల్ట్రీ ఎక్స్‌పెరిమెంటల్ స్టేషన్‌లో ఇము పక్షుల విభాగ అధిపతి రవీంద్ర రెడ్డితో ప్రస్తావిస్తే... 'రాష్ట్రంలో ఇము ఫామ్స్ అనూహ్యంగా పెరిగాయి. వీటి మార్కెట్ సమస్యను పరిష్కరిస్తే మంచి భవిష్యత్ ఉంటుంది'... అన్నారు. అంతకు మించి మార్కెట్ విషయాలపై ప్రస్తావించటానికి ఆయన సుముఖత వ్యక్తపరచలేదు.

దేశంలో ఆంధ్ర ఫస్ట్

అధికారిక లెక్కల ప్రకారం ఇము పెంపకంలో మన దేశం నాల్గవ స్థానానికి చేరుకుంది. దేశంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. ఫామ్‌లు నిర్వహిస్తున్న వారి లెక్కల ప్రకారం రాష్ట్రంలో 94 ఫామ్స్ ఉన్నాయి.

వీటికి రోగాలు రావటం బహు అరుదు. అందువల్ల చచ్చేవాటి సంఖ్య కూడా తక్కువే. జతకట్టే సమయంలో ఆడా, మగవాటికి సఖ్యత కుదరకపోతే పోట్లాడుకుంటాయి. ఆ సమయంలో ఒకదాన్ని ఒకటి బలంగా కాళ్ళతో కొట్టటంతో వాటి బోరలు చీరుకుపోయి చస్తుంటాయి.

ఇము మార్కెట్టుకెన్ని ఇబ్బందులో...

ప్రభుత్వపరంగా ప్రోత్సాహం లేదనేది వ్యాపారుల వాదన. ఇందులో పసలేందంటారు ప్రభుత్వాధికారులు. ఇప్పటివరకు అటవీశాఖ, పశుసంవర్థక శాఖ ఇము పెంపకంపై ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఎక్స్‌పోర్టు విషయంలో కూడా అనుమతించింది. ఇన్సూరెన్స్ విషయానికి వస్తే ఓరియంటల్ ఇన్సూరెన్స్ ఆరు శాతం ప్రీమియంతో ఇన్సూరెన్స్ చేస్తుంది. అయితే ఇము ఫామ్స్‌కు బ్యాంకులు రుణాలు ఇవ్వట్లేదు. నాబార్డ్ అప్రూవల్ లేకపోవటంతో రుణాలు ఇవ్వలేమని బ్యాంకర్లు చెపుతున్నారు. దేశంలో ఒక్క మహారాష్ట్ర మినహా మరెక్కడా ఈము ఫామ్స్‌కు బ్యాంకులు రుణాలు ఇవ్వట్లేదు. దీంతో 'ఇండియన్ ఇము అసోసియేషన్' నాబార్డుకు దరఖాస్తు చేసుకుంది.

హైదరాబాద్‌లోని ఇము ఫామ్ యజమాని రెడ్డి మాట్లాడుతూ... 'లెదర్ బిజినెస్ చేయాలంటే కనీసం 100 పక్షులు ఒక్కరోజు తెగాలి. మటన్‌కు మార్కెట్ లేని కారణంగా ఇప్పుడిప్పుడే అంత సాహసం చేయలేము. కొంతమంది 20 మిల్లీ లీటర్ల ఇము ఆయిల్‌ను 100 రూపాయలకు అమ్ముతున్నారు. గుడ్లమీద బొమ్మలు వేసికూడా అమ్ముతున్నారు. వచ్చేసీజన్‌లో నాలుగు వేల పిల్లలు వస్తాయి. వీటన్నింటినీ కటింగ్ కోసమే ఉపయోగిస్తాం' అంటారు. ప్రస్తుతం మాత్రం లాభాల్లో లేదని చెప్పారు.

ఇప్పటికే ఎన్నో ఇము పిల్లలను అమ్మిన వర్మ ప్రస్తుతం ఇము పిల్లలను అమ్మకూడదని నిర్ణయించుకున్నారట. ఎందుకంటే, 'అందరూ ఇము ఫామ్స్ పెట్టి పిల్లలను అమ్ముకుంటుంటే ఇక వాటి మాంసం అమ్మేదెవరు?. తెలుగు ప్రజలకు ఇము మాంసం రుచి చూపించాలనే ఉద్దేశంతోనే స్లాటరింగ్ ప్రారంభిస్తా..." అంటారు.

అభూత కల్పనలు

కొందరు వ్యాపారులు ఇముపై అభూత కల్పనలు సృష్టించారు. కృష్ణాజిల్లాకు చెందిన ఒక వ్యాపార సంస్థ ఇమును ఏరకంగా చిత్రించిందంటే... "వీటి కళ్ళు, గుండె మానవునికున్న ఆకారంలో ఉండటంవల్ల మానవునికి వీటిని ఏర్పాటుచేసి శాస్త్రవేత్తలు విజయం సాధించారు. ఇప్పుడు దక్షిణ ఆఫ్రికా నల్లజాతీయుల శరీరఛాయను తెల్లపరచు క్రీములు వంటివి తయారు చేస్తున్నారు. బరువు ఉన్న వారు బరువు తగ్గటానికి,





ఇము శాఖాహారి

ఇప్పటికీ కొన్ని దేశాలవారికి ఇము పక్షులున్నాయన్న సంగతి తెలియదంటే అతిశయోక్తికాదు. ప్రపంచంలోని అతి పెద్ద పక్షుల్లో ఇము రెండవది. ఇము పక్షలను మెరక ప్రాంతం, సారవంతంకాని భూముల్లోనూ, తోటల్లో సైతం చిన్నచిన్న రేకుల షెడ్లులు వేసి పెంచవచ్చు. దాదాపు ఐదు నుండి ఏడు అడుగుల ఎత్తు వరకు పెరుగుతాయి. ఇవి బరువులోనూ భారీకాయాలే. 35 నుండి 40 కేజీల వరకూ తూగుతాయి. 22 నెలలు దాటిన తరువాత ఇవి గుడ్లుకొస్తాయి. ప్రతి ఏడాది అక్టోబరు-ఏప్రిల్ మధ్య కాలంలో 3 రోజులకు ఒక గుడ్డు పెడుతుంది. ఎంత హీనంగా చూసినా 25 గుడ్లు పెడతాయి. ముదురు గోధుమ రంగులో ఈకలతోవుండే ఇము ముదురు నీలం రంగులో ఉన్న గుడ్లు పెడతాయి. ఒకొక్క గ్రుడ్డు బరువు 450 గ్రాముల వరకు ఉంటుంది. గుడ్లు పిల్లలు కావటానికి 52 రోజుల వరకు పడుతుంది. అయితే ఫామ్స్‌లో ఎక్కువ భాగం ఇంక్యుబేటర్లలో పెట్టి గుడ్లను పొదిగించి పిల్లలు చేస్తున్నారు. పుట్టిన పిల్ల 6-7 అంగుళాలు ఎత్తు ఉంటుంది. వీటి జీవితకాలం 25 నుండి 30 సంవత్సరాలు.

ఇము పక్షులు గుంపులుగా కలిసుంటాయి. ఇది అతి శీతలమైన వాతావరణం నుండి అత్యుష్ణ వాతావరణం వరకూ అన్ని రకాల శీతోష్ణస్థితులను తట్టుకొని బతకగలవు. ఇవి శాఖాహారులు. కోళ్ళ మాదిరీ చిన్న చిన్న పురుగులనుకూడా తింటాయి. ఆహారం దొరకని పరిస్థితుల్లో ఒంటె మాదిరి వాటి వీపున ఉండే కొవ్వును కరిగించుకుని, వారాల తరబడి బతకగలవు. ఫామ్స్‌లో పెరుగుతున్న ఇములు కూరగాయలు ఆకుకూరలు, గడ్డి తింటాయి.

తల వెంట్రుకలు ఊడినా, పలుచగా ఉన్నవారికి మరలా వెంట్రుకలు వచ్చు ఆయిల్స్, క్రీములు కూడా తయారయ్యాయి. ఇప్పటికే పలురకాల మందులు విదేశీ మార్కెట్లోకి వచ్చాయి. వీటి కాళ్ళూ, గోళ్ళూ బంగారు ఆభరణాలలో వాడుతున్నారు..." ఈ విధంగా అరచేతిలో వైకుంఠం చూపించారు.

"భవిష్యత్ మార్కెట్ ఇముదే"

ఐదేళ్ళ కిందట మెదక్ జిల్లాలోని సిద్ధిపేట గ్రామంలో ఇము ఫామ్ ప్రారంభించిన లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ మార్కెట్ ఇముదే అంటారు. వాళ్ళ ఫామ్ నుండి గోవాకు ఇము ఆయిల్ శాంపిల్స్ పంపించారు. తర్వాత అక్కడి వారు ఆర్డర్స్ ఇస్తే ఐదు లీటర్ల వరకు పంపించగలిగారు. గోవా నుండి ఆర్డర్స్ ఉన్నప్పటికీ తాము పంపించే స్థితిలో లేమంటూ, మార్కెట్లోకి వస్తున్న ఫ్రాంచ్ ఆయిల్ ఇము ఆయిలే అని అంటున్నారు. అదే విధంగా కొల్‌కతాలో ఇము చర్మానికి మంచి మార్కెట్ ఉందంటారు.

మార్కెట్ సౌకర్యం లేకనే...

ఎవరెన్ని చెప్పినా మాంసానికి మార్కెట్ లేదనేది వాస్తవం. ఈ కారణంగానే అడపాదడపా తీస్తున్న చర్మానికి కూడ విలువ లేకుండాపోయింది. ఇక పక్షుల నుండి నూనె తీసినా ప్రాసెసింగ్ విధానం తెలియకపోవటంతో వృధా అవుతోంది. వీటన్నింటికీ ప్రాసెసింగ్ సెంటర్‌లు లేకపోవటంతో ఎంతో ఆశగా ఇము ఫామ్స్ ప్రారంభించినవారు వీటిని ఏదో ఒక రకంగా కొత్తవారికి అంటగట్టటానికి ప్రయత్నిస్తున్నారు.



అందుకే అభూత కల్పనలు చేస్తున్నారు. ఆశలు రేకెత్తిస్తున్నారు. ఎక్కువ మంది ఈ రంగంలో దిగితే మార్కెట్ సౌకర్యం మెరుగుపడగలదని వారి వాదన. ఇదిలా ఉండగా కొన్ని కారణాలరీత్యా చెన్నైలో ఆస్ట్రిచ్ పెంపకంపై అక్కడి ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో కర్నాటక రాష్ట్రంలోనూ ఇము ఫామ్స్‌పై ఆంక్షలు విధించటానికి అక్కడి ప్రభుత్వం సన్నద్ధమవుతుందనే వదంతులు వ్యాపించటంతో రాష్ట్రంలోని ఇము ఫామ్స్ యాజమాన్యం సందిగ్ధంలో పడింది. మరో వైపు చూస్తే ఇము పెంపకంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచిన అమెరికాలో ఇము ఫామ్స్ సంఖ్య రోజు రోజుకూ తగ్గుతోంది. ఇటువంటి పరిణామాలు ఇము ఫామ్స్ యాజమాన్యంలో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే ఇము మాంసం, చర్మం, నూనె వంటి వాటికి దేశంలో సరైన మార్కెట్ లేదు. బ్రాయిలర్ కేజి 60 రూపాయలకు అందుతున్న ఈ రోజుల్లో కిలో 300 రూపాయలు పెట్టి ఇము మాంసం కొనటం అనేది ప్రశ్నార్ధకంగా మారింది. పైగా ఈ మాంసం రుచి దున్నమాంసం(బీఫ్) మాదిరిగా ఉండటంతో ఒక్కసారి తిన్నవారు తిరిగి కొనటానికి ముందుకు రావట్లేదనేది కృష్ణాజిల్లాలో ఎదురైన సమస్య. ఒక్క కృష్ణాజిల్లాలోనే కాదు చాలా చోట్ల ఇటువంటి సమస్యే ఎదురవుతోంది. అందుకే రెండున్నర నెలలు పెంచిన పక్షిని 12 వేల రూపాయలకు అమ్మటానికి కూడా కొందరు వ్యాపారులు సిద్ధమవుతున్నారు. అంటే చేతులు కాలకముందే బయటపడాలనే తపన వారిది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల నుండి బయటపడాలనే తపనతో రాష్ట్రంలోని ఇము ఫామ్స్ నిర్వాహకులు యత్నిస్తున్నారు. ✣

ఆస్ట్రేలియా పిట్ట ఆంధ్రకు చేరిన వైనం

ఆస్ట్రేలియా దేశానికి చెందిన ఈ పక్షిని 1930 నుండి విదేశాలకు ఎగుమతి చేయడం నిషేధించింది అక్కడి ప్రభుత్వం. ప్రపంచ దృష్టి దీనిపై కేంద్రీకృతం కావటంతో ఎట్టకేలకు 1983లో నిషేధంపై ఆంక్షలు తొలగించింది. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా అమెరికా, ఫ్రాన్స్ యూరప్‌లోని దేశాలు అక్కడి జంతు ప్రదర్శనశాలల నుండి ఇము గుడ్లను సేకరించి, వాటి సంతతిని అభివృద్ధిపరుస్తూ ఎగుమతులు ప్రారంభించాయి. దీంతో ఇంగ్లాండు, బెల్జియం, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా. కొరియా, చైనా, జపాన్, అరబ్ దేశాలలో వీటి ఫామ్స్ లెక్కకు మించి పెరిగాయి.

దీన్ని మన రాష్ట్రానికి 1996లో తీసుకువచ్చారు. ఇవి ఇక్కడ కాలమోపటానికి ప్రధాన కారకులు యం రామకృష్ణ అనే ప్రవాసాంధ్రుడు. అమెరికాలో ఇము పక్షుల ఫామ్స్‌ను చూసి ముచ్చటపడి 1996 మే నెలలో అక్కడి నుండి 20 ఇము పిల్లలను మన రాష్ట్రంలోని తణుకు పట్టణానికి తెచ్చి ఫామ్‌ను ప్రారంభించారు. వాటి సంతానం బాగా వృద్ధిచెంది ఇప్పడు దాదాపు 15 వందలకు చేరుకున్నాయి. ఉన్న ఫామ్స్‌లో చోటుచాలని కారణంగా తునిలో కొన్ని వందల ఎకరాల తీసుకుని అక్కడకు వీటిని తరలించారు.

ఊరికి ముందరలో తరాలుగా నిల్చిపోయిన, ఏదో ఊరుమ్మడి పరికరంలా అప్పర్ ప్రైమరీ స్కూల్. ఔటర్ నుండి కనుచూపు దూరంలో కన్పించే ప్లాట్‌ఫాంలా అక్కడికి ఊరు...! స్కూలుకు ఊరికి మధ్య జన్మభూమి నిధులతో పరిచిన కంకర రోడ్డు - ఇంజనుకీ, భోగీలకీ తెగిన లింకులా వుంది.

విద్యావస్థ

అట్టాడ అప్పలనాయుడు

ఇంతకీ ఇంజనేదీ? భోగీలేవి? స్కూలూ... ఊరూ.. ఏదీ ఇంజన్..

"... వొచ్చే సంక్రాంతి మామూలు సంక్రాంతి కాదు. 'అక్షర సంక్రాంతి' ఎలాగైనా గ్రామాల్లోని నిరక్షరాస్యతని పారద్రోలి ఆనాటికి..."

అదేమన్నా పశుల సాలల్లోని పెంటా... ఎత్తి పారెయ్యటానికి? 'అక్షర సంక్రాంతి' సందేశమిస్తున్న మంత్రిగారిని చూస్తూ తర్కించుకుంటున్నాడు చంద్రశేఖర్.

ఉదయం తొమ్మిదిగంటల వేళ శీతాకాలపు ఎండ - ప్రాధేయపడితే వొచ్చిన తొలివిడత విదేశీ రుణంలా - అరకొర వేడిగా వుంది స్కూలు. మంత్రిగారు మరో స్కూలులో అక్షర సంక్రాంతి నెలగంట పెట్టాలి. ఓ చిరుదగ్గు దగ్గేరు. కలెక్టరుగారి అక్షర దీపానికి - విద్యుత్ సరఫరా ఆగిపోయింది. 'వెలుగు' సంస్థ ఉద్యోగి ఎవరో అక్షర సంక్రాంతి నినాదమిచ్చేరు. నినాదాల మధ్య వాహనాలు వొక్కొక్కటి హారన్ గొట్టుకుంటూ వెళ్ళిపోయాయి. సభకొచ్చిన ప్రజలు, తుండుగుడ్డలను దులుపుకొని నడిచేరు. విద్యార్థులు తరగతి గదులకి నడిచేరు.

అప్పటికి ఎండ - నెత్తికి బెత్తెడు దూరాన చురుగ్గా - సబ్సిడీల రద్దూ, ధరల పెంపూ షరతుల్తో వొచ్చిన మలివిడత విదేశీ రుణంలా మండుతోంది.

చంద్రశేఖర్, విద్యార్థులతో పాటు తరగతి గదిలోకి వెళ్ళబోతుంటే... 'మాస్టారూ, యీ రోజు మరి పాఠాలు, చెప్పొద్దుగానీ ముందీఫారాలు నింపుదురూ. రేపటి మండల సమావేశానికివ్వాల. మీరూ... మేథ్స్ ప్రసాద్ వీటి సంగతి చూద్దురూ..." అని హెడ్మాష్టరుగారు ఎమ్.ఇ.ఒ. గారు ఇచ్చిన ఏవో ఫారాలను యిచ్చేరు.

చంద్రశేఖర్ ఫారాలందుకొని పరిశీలిస్తుంటే...

"..... ఇవి అయిపోయాక అక్షర సంక్రాంతి వాలంటీర్స్ వస్తారు. డ్వాక్రా మహిళా లీడర్లకు సి.ఎం.ఇవై గ్రూపు స్వయం శక్తి అట ఎవరో నలుగురైదుగురొస్తారు. వాళ్ళకి నిరక్షరాస్యుల్ని యెలా అక్షరాస్యుల్ని చెయ్యటమో తర్ఫీదివ్వాలి. నా రూములో మెటీరియల్ ఉంది. వాళ్ళకివ్వండి. అలాగే ఒక్కొక్కరికి ఇరవై రూపాయలిచ్చి ఎక్నాలెడ్జిమెంట్ తీసుకోండి" అని పనుల చిట్టా చెప్పారు.

చంద్రశేఖర్ తరగతి గదిలో గోలజేసే పిల్లల్ని వొదిలేసి, మేథ్స్ ప్రసాదు కోసం వెళ్ళారు.

మేథ్స్ టీచర్ చూపిన కుర్చీలో చంద్రశేఖర్ కూర్చొంటూ..."... మీరు సెవెన్తు క్లాస్ స్టూడెంట్స్... ఈ ఏడాదితో యీ స్కూలు వదిలేస్తారు. యింకా పెద్ద క్లాసులు చదువుతారు. అందుకని మీకో ప్రశ్న వేసేదా...?" అనడిగారు.

విద్యార్థులందరూ పంచేంద్రియాల్లో కొన్నింటితో ఆమోదాన్ని తెలిపేరు. అపుడు చంద్రశేఖర్ బోర్డు మీద...

"బోర్డు మీద వొక ప్రశ్న రాస్తాను. నాలుగు జవాబులు రాస్తాను" అని ఉత్సాహంగా విద్యార్థులకు చెప్పబోయేరు. ఈలోగా వోవిద్యార్థి "..... ఏక్ సవాల్ పై... తీన్ గలత్ జవాబ్ పై. కరోడ్‌పతీ కా సవాల్ అడుగుతారు గదండీ...." అందుకున్నాడు.

చంద్రశేఖర్ మెరిసే కళ్ళతో విద్యార్థుల వైపు చూస్తూ...

విద్య ఎందుకోసం...? అనే ప్రశ్నరాసి జవాబుగా ఎ) వ్యాపార జ్ఞానం నేర్చి లాభాలు గడించడానికి, బి) పెద్ద పెద్ద చదువులు చదివి పెద్ద నౌకరీలు సంపాదించడానికి, సి) దైవం గురించి తెలుసుకొని మోక్షం సాధించడానికి, డి) వ్యక్తిత్వపు సర్వతోముఖ అభివృద్ధి కోసం.... అని రాసి సరైన జవాబుగా దేన్ని భావిస్తారో ఆ జవాబు క్రింద వరుసగా 'వై' అని రాయమన్నారు.

విద్యార్థులొకరొకరు వచ్చి వైలు రాస్తున్నారు. మేథ్స్ ప్రసాదుగారు ఉత్సుకతతో చూస్తున్నారు. చివరికి అందరు ఆన్సరు చేసాక మేథ్స్ సార్ వాటిని లెక్కవేసి, పర్సంటేజ్ గట్టి ఎ, బి లకు చెరో నలభై శాతం, సి కి పద్దెనిమిది శాతం రెండు శాతం 'డి'కి వచ్చేయని చెప్పారు.

ఆశ్చర్యంగా చంద్రశేఖర్.

"డి"ని ఎవర్రాసేరు ఆన్సర్‌గా అనడిగేరు.

విద్యార్థులు ఎవరికి వారుగా క్లాస్ రూమంతా చూడసాగేరు. తూర్పు కొండల్లోంచి లేచే పొద్దు పొడుపులా - లేచి నిల్చున్నాడు గార్లె దానయ్య.

"... యేది సార్ కరెక్టు ఆన్సర్? విద్యార్థుల ప్రశ్న. చంద్రశేఖర్ దానయ్యనే చూడసాగేరు. దానయ్యది తన పక్క గ్రామమే. ఓ భుజానికి పుస్తకాల సంచీ, మరో చేతిలో కేరేజ్‌తో... జోరుగా నడుస్తుంటాడు దానయ్య. అంతకుముందే బృందముగా బయల్దేరి పెళ్ళి నడకలు నడిచే ఆ ఊరి సహాధ్యాయుల్ని స్కూలు చేరకముందే కలిసిపోతాడు.

ఓసారిలాగే, బృందాన్ని చేరే తొందరలో ఒంటరిగా నడుస్తున్న దానయ్యను సైకిల్‌పై వస్తూ చూసేడు చంద్రశేఖర్ సైకిల్ స్లో చేసి...

"ఏం దానయ్యా? అందరికి వెనకయిపోయావ్..." అనడిగేరు. "ఇంటిదగ్గరా... కళ్ళం దగ్గరా పన్లు చేసొచ్చేసరికి ఆలస్యమయింది సార్..."

"యేం ఆ పనులు మీ ఇంట్లో మరెవరూ చెయ్యరా?"

"ఆ పన్లు చేసే మా అయ్య, అన్నా జెయిల్లున్నారు". గొంతులో దుఃఖపు తడి కమ్మింది దానయ్యకు.

చంద్రశేఖర్ మరింత స్లో చేసి...

"అసలేమయ్యిందిరా? అంతకుముందో సారి ఫేమిలీ ఫారాలు నింపడానికి వొచ్చినపుడు - మీ నాయన చెప్పేడు. భూమి తగువట గదా?" మరికొన్ని ప్రశ్నలింకా ఆయన మనసులో ఉన్నాయి.

"దేవుడి మాన్యాపు భూమి తగువు మాష్టారు... నాకు పూరాగా తెల్దు. అయిదారేళ్ళ నుంచి - నిత్యానంద నాయుడు పెదతండి హింస..." చెప్పేడు దానయ్య. ఆ తర్వాత మరింకేమి చెప్పలేకపోయాడు.

చంద్రశేఖర్ గూడా దానయ్య జవాబు వినటం లేదు. అపుడెపుడో ఫారాలు నింపటానికి వెళ్ళినపుడు దానయ్యా తండ్రి విషయమంతొస్తే చెప్తూ...

"భూమి ఆదిలో ఎలాగుండేదీ, యెవరి చేతిలో వుండీదోగాని, మా తాత్తండ్రులు ఎరికలో మాత్రం రాజుకో, దేవుడికో భూముండేదట! ఇపుడు రాజు, దేవుడు ఒక్క అంశపోయిన అలిమోడి భూమేటి, అన్నీ వున్నాయి అన్నాడు. తను చదివిన చరిత్ర, సామాజిక శాస్త్రాల సారాంశాన్ని దానయ్యా తండ్రి అంత స్పష్టంగా చెప్పినపుడు

ఆశ్చర్యపోయేడు.

ఇపుడు దానయ్య వైపు అదే ఆశ్చర్యంగా చూడసాగేడు. అపుడే హెడ్మాష్టరు వచ్చేరు. ఆయన చిరాగ్గా ఉన్నారు. ఆందోళనగా అన్నారు చంద్రశేఖర్‌తో...

"యెంతవరకు నింపేరు? కిందటిసారి పంపించిన ఫిగర్స్ చూడండి. అవే ఇటూ, అటూ పెంచేయండి. ఎక్చ్యువల్స్ కోసం ఊళ్ళకెళితే ఆలస్యమవుతుంది. ఫిగర్స్ టేలీగావు. మళ్లా అదో ప్రాబ్లం. గత ఫారాల్లో నిరక్షరాస్యుల ఫిగర్ యెక్కువ ఉండాలి. వాటి బట్టే మండలానికి ఫండ్సొస్తాయి. ఫండ్స్‌కోసం పెంచీమన్నారు. ఆ ఫండ్స్ అయిపోతే నిరక్షరాస్యత ఫిగర్ తరిగిపోతుంది. అక్షర సంక్రాంతి పండుగయిపోతుంది..." వ్యంగ్యంగానో, చిరాగ్గానో పలికేరు హెడ్మాష్టరు.

ఆయన ఆదిలో ఆ పాఠశాలను అభివృద్ధి చేసే సదాశయంతో జాయినయ్యేరు. ఏడు తరగతులకీ నాలుగు గదులు, నలుగురు టీచర్లు మాత్రమే వుండేసరికి సదాశయం మీద కారు మేఘాలు కమ్మేయి. ఆ తర్వాత కొద్దినాళ్ళకు వొక టీచర్ని మండల లిటరసీ ఆర్గనైజరుగా మార్చేయటంతో మబ్బుల ఆకాశం అమాస చీకటితో నిండుకుంది. సరే, తనుగూడా, కష్టపడి క్లాసులు చెప్దామనుకుంటే తననేమో హేబిటేషన్ ఆఫీసరు చేశారు. మండలాఫీసూ, జిల్లా విద్యాశాఖా నిత్యమూ ఏవో గణాంకాల ఫారాలు నింపమని పంపుతుంటాయి. గుడ్డిలో మెల్లలా విద్యా కమిటీ పుణ్యమా అని చంద్రశేఖరొచ్చాడు. కొన్ని పనులు చంద్రశేఖర్‌కి అప్పజెప్పి సదాశయ సాధనకు యింకా తాపత్రయపడ్తుంటాడాయన.

ఒకటీ, రెండు తరగతులు పిల్లలను స్కూలు వరండాలో కూర్చోబెట్టి కాపలా గాసే తిరుమలరావు మాస్టారూ... ఆ వూరి అంగన్‌వాడీ టీచర్ నీలవేణి గొడవ పడుతూ హెడ్మాష్టరు గారి కోసం వచ్చేరు.

"యీమెకు ఇన్‌స్పెక్షన్‌ట. మనం పిల్లల్ని పంపాలట." ఫిర్యాదు చేశారు తిరుమలరావు మాస్టారు.

"యెప్పుడూ కొత్తేనా ? మీ కవసరమయిన్నాడు నేనివ్వలేదా పిల్లల్ని?" హెడ్మాష్టర్ని గదమాయించింది నీలవేణి.

తిరుమలరావుకు నచ్చజెప్పి ఒకటవ తరగతిలో కాస్త బలహీనంగా వున్న పిల్లల్ని తీసుకెళ్ళమని నీలవేణికి చెప్పి పంపించేరు హెడ్మాష్టరుగారు... ఆ తర్వాత దీర్ఘ నిశ్వాస వొదిలి.

"ఎవరి ప్రాబ్లమ్స్ వాళ్ళవి. ఈమెకేమో, గ్రామాధికారి జనన మరణ రిజిష్టరు ప్రకారం పిల్లల లిస్టందుతుంది. కాన్పుకి కన్నవారింటికొచ్చిన ఆడపడుచులు, ఆ తర్వాత పిల్లల్తో అత్తవారిల్లకు వెళ్ళిపోతారు. గానీ లిస్టులో పిల్లల పేర్లుండిపోతాయి. అదీగాక యీ శీతాకాలంలో పేదారోదా పనుల్లేక ఇతర జిల్లాలకు వలసపోతారు. లిస్టు ప్రకారం పిండి నూనె, వగైరా వస్తుంది. వాటిమీద ఎందరి కళ్ళో....? మనకీ సేమ్ ప్రాబ్లమే... ఒకటవ తరగతికి ఈ అంగన్వాడీ పెద్ద పిల్లల లిస్టంతా వచ్చేస్తుంది. అక్కణ్నించి మనం మేనేజ్ చెయ్యాల. మధ్యాహ్న భోజన పథకం బియ్యం ఈ లిస్టు ప్రకారమే వస్తాయి."

లిస్టుకి తగ్గట్టు పిల్లల్ని చూపాలంటే వొకటి రెండు తరగతుల్లోని వీక్ చిల్డ్రన్‌ని మనం ఆమెకి పంపితే ఆమె మనకి ఇన్స్పెక్షన్ అయితే తన దగ్గరి పెద్ద పిల్లల్ని మనకు పంపుతుంది! ఇది మేనేజ్ చెయ్యడమా... మోసం చెయ్యడమా అనాలోచించడం వ్యర్థం..." అని పలికి కాసేపు ఆగేరు. అయినా ఆయనలో గిల్టీ కనబడుతుంటే యింకో విశేషాన్ని తన సహచర ఉపాధ్యాయుల ముందుంచేరు.

"ఇందులో క్లయిమాక్స్ జోక్ చెప్పేదా... ఈవిడా, హెల్త్ డిపార్టుమెంటు ఎ.ఎన్.ఎం. ఒకసారి గొడవ పడ్డారు. ఎ.ఎన్.ఎమ్. ఈవిడ్ని చెడామడా దులిపేసింది. నువ్వు నీ నౌకరీ కోసమూ, పిండీ, నూనె కోసమూ, పిల్లల్ని ఎక్కువ రాసేస్తున్నావు. మాకేమో ఆ పిల్లల తల్లిదండ్రులని కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌కి పట్టుకురండని మా ఆఫీసర్లు దంచుతున్నారు అని దంచేసింది" చెప్పి నవ్వుకుంటూ.

"పీత బాధలు పీతవి, సీత బాధలు సీతవి."

ఎవరి ప్రాబ్లం వారిది.... అనుకుంటూ వెళ్ళిపోయారు హెడ్మాష్టరు.

ఎవరి ప్రాబ్లం వారిదా? ఈ ప్రాబ్లమ్స్ అన్నింటికి యెక్కడో లింక్ లేదా? ఇవన్నీ వ్యక్తిగత సమస్యలా? సామాజిక సమస్యలా? ఈ ప్రాబ్లమ్స్‌కి సొల్యూషన్ ఎక్కడ వెదకాలి? చంద్రశేఖర్ మనసులో



ప్రశ్నలు...! చేతిలో ఫారాలనొకసారి మళ్ళీ చూసాడు. ఫారాల్లో కుటుంబము, ఆస్తి, చదువు, ఆరోగ్యము, వృత్తి తదితర వివరాల పట్టికలు కన్పించేయి... అవి చూస్తుంటే..

"అన్నింటికీ కీలకమైంది భూదేవత! నేల తల్లి మేస్టుగోరు! నేల తల్లివుంటే తిండికి లోటుండదు. పంటల్తోటి మిల్లులు నడుస్తాయి. నేల లేనోడు, కూలోడు. కూలోడికి కూలాడితేనే కూడు. కూడు లేనోడు సదువేటి సదువుతాడు. బతుకేటి బతుకుతాడు? అదిగందికే ఆ నిత్యానందగాడెంత అంతకంజేసినా – భూదేవతని వొదల్లేకపోతున్నాం. గానీ మేస్తుగోరో – ధర్మం మా పక్కనున్నా మా పక్షం రెవెన్యూవోరుగాని, కోర్టువోరుగానీ, పోలీసువోరు గాని లేరు. లోకరీతిది.! కౌరవులు పచ్చమేకాయలేదా, బీష్మడుగానీ, ద్రోణుడుగానీ. గానొకటి.... – ధర్మానిదే గెలుపు. ఆడు రాత్రికి రాత్రి పంటచేలని యింకా పంటకు రానివి కోయించి మోసుకుపోనాడు. గానీ జెయిమయిపోదు. అసలు కీలక మూలదుంప భూదేవి నొట్టికెళ్లలేదు...." అని బ్రతుకులకు కీలకమైన భూ సమస్యని వివరించిన దానయ్య తండ్రి మాటలు గుర్తొచ్చేయి. ఫేమిలీ వివరాలు ఫారాలు నింపినపుడు – కౌలు రైతులు చెప్పిన మాటలివే!

మేథ్స్ ప్రసాద్ అంతా గమనించి యిక ఆ విషయాన్ని చంద్రశేఖర్‌ని వేరే మాటలతో మరల్చాడు.

"వారే అబ్బాయిలూ, పుస్తకాలు తీసి నోట్సులు రాసుకోండి! గోల చెయ్యకండి మాకు పనుంది. ..." అన్జెప్పి ఫారాలు తెరిచేడు.

"మన చేత బోధన తప్ప, బోధనేతర పన్లన్నీ చేయిస్తోంది ప్రభుత్వం. ఇదసలు రాజ్యాంగ సమ్మతమా?..." ప్రశ్నించేరు మాథ్స్ సార్.

"రాజ్యాంగమొక మట్టి పులి" చంద్రశేఖర్ జవాబిచ్చాడు.

లంచ్ బెల్లయ్యింది. పిల్లలు బిలబిలమంటూ ఊరిలోకి, కొందరు కేరియర్‌లు తెచ్చుకున్న వాళ్ళు చెట్టుకిందికి బోజనాలకు కదిలేరు. మేథ్ససారూ, చంద్రశేఖరు ఫారాలు టేబిల్ మీద పెట్టి టీ దుకాణం వైపు నడిచేరు. టీకొట్టు సరోజినమ్మ మేస్టార్లని చూసి పేపరు పక్కన పడేసి, టీ పొయ్యి వెలిగించింది.

ఇంతలో పెద్దగా అరుస్తూ ప్రాణ భయంతో తిన్నగా స్కూలులోకి పరుగెత్తుకొస్తున్నాడు నిత్యానందనాయుడు. అతన్ని తరుముతూ – గార్లె దానయ్య తండ్రి, మరి నలుగురు కౌలు రైతులు వచ్చేరు. అందరిచేతుల్లోను కర్రలు, కత్తులూ ఉన్నాయి.

"మేస్టారూ, మేస్టారూ రక్షించండి... రక్షించండి..." అరుస్తూ హెడ్మాష్టరు రూంలోకి చొరబడ్డాడు నిత్యానందనాయుడు.

భోజనాలు, ముగించిన పిల్లలు అక్కడికి చేరుకున్నారు.

గబగబా చంద్రశేఖరూ, మేథ్స్ ప్రసాదూ వచ్చేసారు. వెనకనుంచి సరోజినమ్మ టీ గ్లాసు పట్టుకొస్తుంది.

"తరాలుగా కౌలుదార్లం మేము. నువ్వెలగ హక్కుదారువయిపోతావ్? మా పంటల్ని కోసుకుపోనావు. మా మనుషుల పీకలు కోసేసావు. ఇంకా మా అందరి బతుకులూ నాశనం జేస్సిదానికి దిగిపోతన్నావు.. నువ్ భూమ్మీదుంటే పంటలు పండవు. ఆకాశమ్మీదుంటే వొర్షాలు పడవు..." గార్లె దానయ్య తండ్రి హెడ్మాష్టరు గదిలోకి చూస్తూ ఆవేశంగా పలికేడు.

కేరేజీ భోజనం ముగించి వచ్చిన విద్యార్థులలో గార్లె దానయ్యా వున్నాడు. భయంగా భయంగా... మిత్రుల చేతులు గట్టిగా పట్టుకు నిల్చున్నాడు.

"పిల్లలు అందరూ వెళ్ళిపోండి... మేస్టారూ.. అడ్డి వొగ్గేయండి... ఆడ్ని మాత్రం వొదలం." కత్తి ఝుళిపించి కేకేసాడో రైతు.

చంద్రశేఖర్ వారిముందుకొచ్చి.

"ఇదేనా పరిష్కార మార్గం? ఇటూ అటు యిటూ ఎంతమందిని చంపుకుంటారు ...?" అని ప్రశ్నించేరు.

"ఆ ముక్క ముందారంభించిన ఆడ్ని అడగండి..." కౌలురైతు.

"ఆళ్లని భూమొదిలీమనండి" లోపలి నుండి నిత్యానందనాయుడు.

"ఆ భూమికి కౌల్దారులం మేము..."

"హక్కు రికార్డులు మావి..."

పరస్పర వాదాల తర్వాత మళ్ళీ కౌలు రైతులు ఆయుధాలెత్తి నాయుడి మీదికి వెళ్ళబోయేడు. చంద్రశేఖర్ గొంతు నిండిన ఆర్తితో...

"మీ సమస్యకి మేము పరిష్కారం చూపలేం.... మిమ్మల్ని చేతులెత్తి అర్థించేది ఇది విద్యాలయం ఇక్కడ రక్తం చిందించగూడదు. అన్ని విధాలా చర్చించుకుని, సంభాషించుకుని, సహజీవనం చెయ్యాల్సిన మనుషులు, జంతువుల్లా ఘర్షించుకు హతమార్చుకోవటం యీ విద్యార్థుల కంటిముందు పడగూడదు. వీళ్ళు రేపటి పౌరులు." ఇంకా ఏదో ఉపదేశించాలనుకున్నాడు. గానీ సాధ్యం కాలేదు. చేతులెత్తి మొక్కేడు.

క్షణకాలం కౌలు రైతులు నివ్వెరబోయారు. దానయ్య తండ్రి చంద్రశేఖర్ వైపు చూస్తూ...

"మేస్టుగోరూ రక్తం ఇక్కడే గాదు ఎక్కడా

(మిగతా 15వ పేజీలో)

పుష్పాల కృష్ణమూర్తి

మాటలు నేర్చిన మైనా

కుబేర్రావు బాగా ధనవంతుడు. ఓసారి మైనా పిట్టల్ని పెంచుకోవాలనుకున్నాడు. అందుకని పక్షులు అమ్మే రహీం దగ్గరకు వెళ్లాడు. రహీంతో తాను వచ్చిన విషయం చెప్పాడు. అతను నాలుగు పంజరాలను తీసుకొచ్చాడు. మొదటి పంజరాన్ని చూపిస్తూ, "ఈ మైనా వెయ్యి రూపాయలు. దీనికి ప్రస్తుతం నాలుగు మాటలే వచ్చు. శుభోదయం, స్వాగతం, మళ్లీ రండి, మీరెంతో బావున్నారు అనే మాటలు పలుకుతుంది" అని చెప్పాడు.

రెండో పంజరాన్ని చూపిస్తూ, "దీనికి ఇప్పుడు చెప్పిన నాలుగు మాటల్ని ఇంగ్లీషులో పలకడం కూడా వచ్చు. దీని ఖరీదు రెండువేలు. మూడో పక్షి మీరు ఏది మాట్లాడితే అది పలుకుతుంది. దాని వెల మూడు వేలు" అన్నాడు. నాలుగో పక్షిని చూపిస్తూ, 'ఇది మిగతా మైనాల్లాంటిది కాదు. దీని ఊహాశక్తి గొప్పది. మనతో చక్కగా మాట్లాడుతుంది. అంతేకాదు కథలు చెప్తుంది. నాక్కూడా ఎన్నో కథలు చెప్పింది. అవి విని ఆనందించాలే తప్ప నిజమనుకోకూడదు. కాస్త టక్కరిది కూడా. ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టకు. మనిషికన్నా తెలివైనది. అందుకే దీని విలువ పదివేలు" అని చెప్పాడు.

"భలే వుందే! నాకు కథలు చెప్పే మైనానే కావాలి" అని పదివేల రూపాయలిచ్చి పంజరం పట్టుకొని నడవసాగాడు కుబేర్రావు. కాస్త దూరం వెళ్లగానే, "నువ్వు బాగా మాట్లాడతావట గదా. నిన్ను మోజుపడి కొన్నాను. ఏమన్నా మాట్లాడు" అన్నాడు మైనాతో.

"ఏం మాట్లాడినా ఏం లాభం? నా మాటలు నమ్మొద్దని, నేను టక్కరినని చెప్పాడుగా..." అంది కోపంగా మైనా.

"నేను నమ్ముతాను కానీ ఏమన్నా మాట్లాడు. లేదా ఓ కథన్నా చెప్పు" అన్నాడు కుబేర్రావు. "కథెందుకు? నా గురించే చెప్తాను." అంది.

"చెప్పు చెప్పు..." అన్నాడు ఎంతో ఆసక్తిగా.

"నేను గతంలో ఓ దొంగ దగ్గర పెంపుడు పక్షిగా వుండేదాన్ని తెలుసా?"

"దొంగ దగ్గరా? భలేగా వుందే. మొత్తం చెప్పు" అన్నాడు కుబేర్రావు ఎంతో ఉత్సుకతతో.

"దొంగంటే మామూలు దొంగ కాదు. గజదొంగ. ఎప్పుడు దొంగతనానికి వెళ్లినా నన్ను వెంట తీసుకెళ్లేవాడు. అతను దొంగతనం పూర్తి చేసేవరకూ నేను కాపలా కాసేదాన్ని. ఎవరన్నా వస్తున్నారంటే 'పారిపో' అని ఆకాశంలోంచే హెచ్చరించేదాన్ని. అందుకే అతనెప్పుడూ పట్టుబడలేదు. దొంగిలించిన బంగారం, నగలు, డబ్బు మొత్తం తెచ్చి అడవిలో ఒక టేకు చెట్టు కింద పాతిపెట్టేవాడు. కానీ అతనికి ఆ చెట్టు

సరిగా జ్ఞాపకం వుండేది కాదు. ప్రతిసారీ నేనే గుర్తు చేయాల్సి వచ్చేది. అందుకే నన్ను టేకు చెట్టు మీద కూర్చోపెట్టేవాడు.

ఓ రోజు నేను చెట్టు మీద కూర్చొని వున్నప్పుడు ఈ రహీం నన్ను పట్టుకున్నాడు. పాపం ఆ గజదొంగ నా కోసం ఎక్కడెక్కడ వెతుకుతున్నాడో ఏమో!? టేకు చెట్టు కింద నాలుగు లంకె బిందెల ధనం అలాగే వుండిపోయింది" అంది విచారంగా.

"నాలుగు బిందెల నిండా ధనమా?!" ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టాడు కుబేర్రావు. "అవును మరి. పదేళ్లగా దొంగతనం చేస్తుంటే ఆ మాత్రం కాదా?" అంది మైనా.

"ఆ బంగారం దాచిపెట్టిన చెట్టును నువ్వు గుర్తుపట్టగలవా?" అన్నాడు ఉబ్బితబ్బిబ్బవుతూ.

"నేనే కదా గుర్తుపట్టేది. మా యజమానికి ఆ చెట్టు అసలే జ్ఞాపకముండదు. ఎక్కడ వెతుకుతున్నాడో ఏమో?" అంది విచారంగా.

"అయితే నిన్నిప్పుడు అడవికి తీసుకెళ్తాను. ఆ చెట్టును చూపిస్తావా?'' అన్నాడు. "ఓ...! నాకు బాగా గుర్తు. ఆ చెట్టుకు తూర్పువైపు తరాల చెట్టు, పడమరవైపు వరాల చెట్టు వుంటుంది. ఉత్తర, దక్షిణాల్లో పచ్చని పూలతో తాటిచెట్లు వున్నాయి. మధ్యలో ఎత్తుగా వున్న టేకుచెట్టు కిందే ధనం పాతిపెట్టింది" అంది.

'అయితే పద' అని గబగబా అడవిలోకి పరిగెత్తి, "ఎక్కడ? ఆ చెట్టు ఎక్కడ?" అని ఆత్రుతగా అడిగాడు కుబేర్రావు.

"నేను ఆకాశంలో ఎగిరే పక్షిని. కింద నిలబడితే నాకేం తెలుస్తుంది? చెట్టు చిటారు కొమ్మల్లోకెక్కి చుట్టూ చూపించు. అప్పుడు తెలుస్తుంది" అంది.

అది చెప్పిన ప్రకారం చెట్టెక్కి, "ఎక్కడ?" అనడిగాడు. 'ఇక్కడ కాదు' అంది మైనా. మరో చెట్టు, ఇంకో చెట్టు ఎన్ని చెట్లు ఎక్కి దిగినా ఆ టేకు చెట్టు కనిపించట్లేదంది మైనా. వ్యాపారి బాగా అలసిపోయాడు. అప్పుడు పక్షి, "ఇలా కనుక్కోవడం కష్టం. నన్ను వదిలితే ఆకాశంలో తిరిగి చూసి, నీకు చెప్తాను. వెంటనే నువ్వా ధనం తీసుకుని ఇంటికి పోవచ్చు" అంది.

అతడు మరేం ఆలోచించకుండా, "గబాల్న పైకి వెళ్లు. ఆ తరాల చెట్లు, వరాల చెట్ల మధ్య వున్న టేకు చెట్టును గుర్తుపట్టు. వెంటనే వచ్చి చెప్పు" అని పంజరం తలుపు తెరిచాడు. మైనా రెక్కలు టపటపా కొట్టుకుంటూ బయటకొచ్చింది. తాపీగా చెట్టు కొమ్మ మీద కూర్చుంది.

"ఏం వెళ్లవు?"అన్నాడు కుబేర్రావు.

"అసలు తరాల చెట్లు, వరాల చెట్లు వుంటాయా? తాటి చెట్లకు పూలు పూయడం నువ్వెప్పుడైనా చూశావా? ఎవడైనా సొమ్ము పెట్టిన చోటును గుర్తు పెట్టుకుంటాడు. అంతేకానీ పెంపుడు పక్షి మీద ఆధారపడతాడా? నీ అంత తెలివితక్కువ వాణ్ణి ఇంతవరకూ చూడలేదు. త్వరగా ఇంటికెళ్లు. లేకపోతే అడవి జంతువులు తినేస్తాయి" అని క్లాసు పీకి, తుర్రుమని అడవిలోకి వెళ్లిపోయింది మాటలు నేర్చిన మైనా.



చిన్నారి చిత్రకారులు

ఎన్.కుమారస్వామి,
6వ తరగతి, వెలిమినేడు,
నల్గొండ.

వి.రాజా వంశీధర్,
7వ తరగతి,
ఈమని.

యన్.యస్.భరత్‌కుమార్,
8వ తరగతి,
బ్రహ్మర్షి రెసిడెన్షియల్ స్కూల్,
పలమనేరు, చిత్తూరు.





ఎస్.ఉపేంద్ర, 4వ తరగతి,
ప్రాథమిక పాఠశాల,
పి.ఎస్.కొరిటికల్.



ఎన్.మేఘన,
3వ తరగతి,
సెయింట్ ఆంథోనీ
గరల్స్ హై స్కూల్, సికింద్రాబాదు.

వి'చిత్రం'

నేస్తాలూ! పైన ఇచ్చిన బొమ్మను చూశారుగా! తల్లి
తన పిల్లలను చూసుకుని మురిసిపోతోంది. పిల్లలేమో తల్లి ఆహ
ఎప్పుడు పెడుతుందా అని ఆశగా, ఆతృతగా ఎదురు చూస్తున్న
కదూ. మరైతే పై బొమ్మలో మొత్తం ఎన్ని పక్షులున్నాయి?
పరిశీలనగా చూసి సమాధానం చెప్పాలి. ఏంటి? కచ్చితంగా
పక్షులు వున్నాయా! అరే కొందరు నేస్తాలేమో సరిగ్గా
వున్నాయంటున్నారు! మరి ఎవరు చెప్పేది నమ్మాలి?
పక్షులున్నాయన్నవాళ్లదే సరైన సమాధానం. ఎలాగంటే... ఈ ప
ముక్కు, కన్ను చూడండి. అదో చిన్న పక్షిలాగా వుందికదూ. అ
బొమ్మ వేసిన ఆర్టిస్టు అంకుల్ గొప్పతనం.

మీరూ బొమ్మలేస్తారా!

నేస్తాలూ! మీరు కూడా చక్కటి బొమ్మలు వేస్తారా?
చూచి మిత్రులంతా మెచ్చుకుంటుంటారా! అయితే ఏమాత్రం ఆ
చెయ్యకుండా మాకు పంపండి. ఎంచక్కా ప్రచురిస్తాం.
చిరునామా: **చిన్నారి చిత్రకారులు**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్టేట్
అశోక్‌నగర్, హైదరాబాదు.



చుక్కలు కలిపేద్దా

బార్బర్ షాప్

D	S	R	O	S	S	I	C	S	R	R
M	R	S	R	O	Z	A	R	I	O	S
S	O	Y	R	I	A	H	A	R	E	S
B	R	O	E	F	X	H	R	N	K	B
A	P	E	R	R	C	I	I	N	O	O
R	E	E	P	B	M	Z	I	J	O	O
B	E	B	P	P	A	S	Q	K	P	S
E	W	A	P	G	I	T	Y	T	M	T
R	S	O	A	M	N	L	O	C	A	E
S	L	M	U	X	J	T	C	Y	H	R
E	L	G	S	L	E	W	O	T	S	G

ఇంగ్లీషు పజిల్-6

హాయ్! కలర్స్ పజిల్‌కు చాలా మంది నేస్తాలు సమాధానాలు రాశారు. మరి మీరూ ఎందుకు పాల్గొనకూడదు? సరేకానీ... మీరు ఎప్పుడైనా బార్బర్ షాపుకు వెళ్లారా? వెళ్లే వుంటారు. ఈ వారం మన పజిల్‌లో కటింగ్ షాపులో కనిపించే 18 పదాలు వున్నాయి. అవి ఎక్కడెక్కడ దాక్కున్నాయో గుర్తించాల్సిన పని మాత్రం మీదే. మీరు కనిపెట్టిన పదాలను కార్డుమీద రాసి మాకు పంపండి. ఎక్కువ పదాలను వెతికి పట్టుకున్న వారి పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మా చిరునామా: **ఇంగ్లీషు పజిల్, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పజిల్ - 5 సమాధానం

acts	elephants	shows
balloons	horses	tickets
big top	juggle	trainer
camels	midway	tiger
clowns	rigging	trapeze
calliope	rings	souvenirs

పజిల్ - 4కు సమాధానాలు రాసినవారు

(పేరు పక్కన వున్న నెంబరు వారు గుర్తించిన పదాల సంఖ్య)

ఓ.నవ్య (18), 5వ తరగతి, అభ్యుదయ హైస్కూల్, హైదరాబాద్. **బి.సునీల్ కుమార్, (14),** 10వ తరగతి, ఎస్‌సి బోయిస్ హాస్టల్, కైలాస్‌పూర్. **ఎ.శ్రావణ్ (11),** 10వ తరగతి, శ్రీకూర్మం. **కాలువ శ్రీ అనూహ్య(16),** 6వ తరగతి, గుంటూరు. **వి.రాజావంశీధర్(16),** 7వ తరగతి, **వి.సౌమ్య,** 5వ తరగతి, ఈమని. **ఎస్.మారుతి (9),** గాంధీనగర్, కోడంగల్. **వి.ఎల్.తేజస్వి(13),** 9వ తరగతి, ఉక్కునగరం, విశాఖ. **పి.శేఖర్ (6),** ఆమనగల్, మహబూబ్‌నగర్. **జి.సాయిభరత్‌రెడ్డి(12),** 6వ తరగతి, మోదుకూరు, గుంటూరు. **వై.అశు, (13),** 8వ తరగతి, రెడ్డిపాలెం. **శివ (12),** 6వ తరగతి, నారాయణపురం, నల్గొండ.

మీ కోసం సరికొత్త శీర్షికలు

చిన్నారులూ...! ఈ ఆదివారం నుంచి మీకోసం రెండు కొత్త శీర్షికలు ప్రారంభిస్తున్నాం. సంతోషమేనా! ప్రతి వారం రాజకీయ నాయకులదో, చరిత్రకారులదో, శాస్త్రవేత్తలదో, సినీనటులదో ఒక ఫొటో ఇస్తాం. వారిని గుర్తించి కార్డుమీద రాసి పంపితే మీ పేరు, ఊరు, తరగతి ప్రచురిస్తాం. అదే 'వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరేమి?' శీర్షిక. బావుందా! మరొకటేమో పేపర్‌తో రకరకాల బొమ్మలు, వస్తువులు చెయ్యడమెలాగో నేర్పిస్తాం. ఇది మరే పత్రికలోనూ లేని శీర్షిక. కేవలం మా ప్రియమైన చిన్నారి నేస్తాలకోసం ప్రేమతో మేం ఇస్తున్న కానుక. మరి వారం వారం చేసేస్తారుగా. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే... పనిలోపనిగా 'బాలనేస్తాలు' పేజీని మీ స్నేహితులకూ చూపించి ఫోజు కొట్టండే.

వీరి వీరి గుమ్మడిపండు...
వీరి పేరేమి?

ఫ్రెండ్స్, ఈ ఫొటోలో కనిపిస్తున్న మామ్మ మానవత్వానికి, మంచితనానికి మారుపేరు. అభాగ్యులకు, అనాథలకు ఎంతో సేవచేశారు. ఆమె ఎవరో మీకు ఈ పాటికి తెలిసే వుంటుంది. మరయితే వెంటనే కార్డు తీసుకుని రాసి పోస్టు చేయండి. మీ పేరు, తరగతి, ఊరు ప్రచురిస్తాం. మాచిరునామా: వీరి పేరేమి? బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్‌నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేపర్ పప్పీ

నేస్తాలూ! ముందు మీరు చతురస్రాకారంలో వున్న పేపర్‌ను తీసుకోండి. దాన్ని ఒకటవ బొమ్మలో చూపించిన విధంగా పట్టుకోండి. తర్వాత మధ్యకు మడవండి. అప్పుడు త్రిభుజాకారపు కాగితం మీ చేతిలో వుంటుంది. మడతలు జాగ్రత్తగా నీటుగా వేయాలి సుమా!





ఇప్పుడు రెండవ బొమ్మను చూడండి. అందులోలాగా రెండు చివరల త్రిభుజాకారంలో కాగితాన్ని కిందకు మడవండి. ఇవి పప్పీ చెవులన్నమాట.

తర్వాత మూడవ బొమ్మను పరిశీలించండి. రెండు చెవుల మధ్య కాగితం త్రిభుజాకారంలో వుందికదా. దాని కిందభాగంలో కొద్దిగా వెనక్కి మడవండి. అంతే... పప్పీ తల తయారైనట్టే.





ఇహ చివరిగా నాలుగవ బొమ్మలో లాగా పప్పీ గారికి కళ్లు, ముక్కు, నోరు గియ్యాలి. అంతేకాదు. మీకు నచ్చిన రంగులు కూడా అద్దొచ్చు. దాంతో ముద్దులొలికే పప్పీ మీ చేతుల్లో వుంటుంది.

మీ అందరికి ఈ పేపర్ పప్పీ నచ్చిందనుకుంటున్నాం. వచ్చే వారం మీకోసం మరో మాంచి బొమ్మను ఎలా తయారు చెయ్యాలో చెప్తామే. అదేంటనేది మాత్రం సస్పెన్స్ టాటా.

చీకటి చిక్కబడింది.

కాలనీలో హడావుడి మొదలైంది.

కూలిపనులకు వెళ్ళిన మహిళలంతా తిరిగి వస్తున్నారు. కొంతమంది ఇంటిపనుల్లోకి వెళుతుండగా మరికొంత మంది ఇళ్ళముందు పొయ్యిలను వెలిగించారు.

పొలాల్లోకి, తోటల్లోకి వెళ్ళి ఏరుకువచ్చిన వంటచెరకు కట్టెలు ప్రతి ఇంటిముందు గుట్టలుగా పేర్చి ఉన్నాయి. మూడు రాళ్ళను పెట్టుకుని తయారుచేసిన పొయ్యిల పైన కుండలను పెట్టి బియ్యం పోసి ఎసరు పెడుతున్నారు.

ప్రతి ఇంటి ముందూ ఇదే దృశ్యం.

అంధుల పొదుపు

పొత్తూరి రాజేంద్రప్రసాద్‌వర్మ

అప్పుడే పనిలో నుంచి వచ్చిన వెంకాయమ్మకు నిస్త్రాణగా ఉంది. అలసిపోవడంతో ఏ పనీ చేయాలని అనిపించటం లేదు. నులకమంచం మీద సాగిలపడింది.

"అమ్మా! వంట చేయవా? బియ్యంలో రాళ్ళు ఏరి సిద్ధం చేశాను!" పదేళ్ళ కూతురు సత్య తల్లి దగ్గరకు వచ్చి అడిగింది.

వెంకాయమ్మ ఏమి సమాధానం చెప్పలేదు.

సత్య దగ్గరికి వచ్చి తల్లి నుదిటిపై చెయ్యి వేసింది. "వేడిగాఉంది. అమ్మా జ్వరం వచ్చిందా?" నెమ్మదిగా అడిగింది. ఆమె మాటల్లో ఆతృత అదోలాంటి బాధ తల్లి హృదయానికి తాకింది.

"ఉదయం నుంచి ఏదోలా ఉంది... అన్నం కూడా తినాలనిపించడం లేదు. కిరాణా కొట్టుకు వెళ్ళి రొట్టె కనుక్కుని రా.. ఈ రోజు వంట వద్దులే..." వెంకాయమ్మ అంది.

"డబ్బులియ్!"

వెంకాయమ్మ నెమ్మదిగా లేచి నిల్చుంది. మూసుకుపోయిన కళ్ళు చిట్లించింది. ఏమీ కనిపించలేదు. తడుముకుని గుడిసెలోకి దూరింది. గోడకున్న కంతలో రెండు అయిదురూపాయల కాసులు తీసుకుని కూతురు చేతిలో పెట్టింది.

తల్లి అంధత్వం సత్యకు బాధ కలిగించింది.

నడిపించుకుని మంచంపైన కూర్చోబెట్టి "రొట్టెలతో పాటు జ్వరం మాత్ర కూడా తెస్తానులే..." లోపలి నుంచి బైటికి పరుగుపెట్టింది.

వెంకాయమ్మ మంచంపై నడుం వాల్చింది.

ఆమెకు తన అంధత్వం... వంటరితనం గుర్తుకు వచ్చాయి. తన తోడు నీడగా పెంచుకుంటున్న సత్య గుర్తుకు వచ్చింది. హృదయంలోంచి దుఃఖం తన్నుకువచ్చింది. అప్రయత్నంగా మూతబడ్డ కళ్ళ నుంచి నీళ్లు బొటబొటమంటు బైటికి వచ్చాయి.

***

రంగారెడ్డి జిల్లా ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆ కాలనీలో ఉంటున్న వారంతా నిరుపేదలు... కూలీలు... ఏ రోజుకారోజు కూలి పనులకు వెళ్ళి పొట్టపోసుకుని జీవితాలను భారంగా వెళ్ళదీస్తుంటారు.

ఆ కాలనీలోనే వెంకాయమ్మ కూతురు సత్యతో ఉంటోంది. పుట్టుకతోనే అంధత్వం ఆమె జీవితానికి శాపం అని అందరూ అనుకున్నారు. అయినప్పటికీ జీవితానికి ఎదురీదింది. కష్టాలను కన్నీళ్ళను దిగమింగింది. జీవితంలో అందరినీ పోగొట్టుకుని కూతురు సత్యతో వంటరిగా మిగిలింది.

ఆ కాలనీలో మరో రెండు వందల ఇళ్ళు ఉంటాయి.

వాటన్నింటిలో నివశిస్తున్న వారంతా నిరుపేదలు... పూట గడవని వారే... వారిలో ఇరవై మంది అంధ మహిళలు ఉన్నారు. అందరూ రకరకాల వ్యాపకాలతో దినదినగండంతో బతుకుతున్నారు.

'ఏదో చేయాలి... జీవితంలో ఏదో సాధించాలి... నిస్సారంగా జీవితాలను గడిపేస్తే దానికి సార్థకత లేదు' అనుకుంది వెంకాయమ్మ.

తన ఆలోచనల్ని కనకవల్లికి చెప్పింది.

ఆమె కూడా సంతోషించింది.

"మన పనులు మనం చేస్తూ సంఘం కడదాం" అందరూ ఒకేమాట మీద పొదుపు చేద్దాం... రోజుకొక రూపాయి చొప్పున దాచుకోవడం పెద్ద కష్టం కాదు" అంది.

"అందరిలాంటి సంఘం పెడితే మనకు గుర్తింపు ఉండదు. మన కాలనీలో వున్న అంధులైన స్త్రీలను సమీకరిద్దాం..." అంది వెంకాయమ్మ.

ఇద్దరి మదిలో ఆలోచనలు ఒక కార్యరూపం దాల్చడానికి సమయం పట్టింది.

ఇంటింటికి వెళ్ళి అంధ మహిళల్ని సమీకరించారు.

వృద్ధులు, యువతులు ముందుకు వచ్చారు.

అంధుల పొదుపు సంఘం ప్రారంభించి అందరిలో ఆదర్శవంతంగా ఉండాలని నిశ్చయించుకున్నారు.

మొత్తం ఇరవైమంది అంధ మహిళల పేర్లు సేకరించారు. నెలకు ముప్పయి రూపాయలు చొప్పున పొదుపు చేయాలని నిర్ణయించుకున్నారు. సంఘానికి అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. రూపకల్పన చేసిన వెంకాయమ్మను ఆర్థిక వ్యవహారాలు చూసే కోశాధికారి పదవిలో కూర్చోబెట్టారు. పొదుపు చేసిన సొమ్మును ఆరు వందలు చిల్లర ఆమె చేతిలో పెట్టారు.

'ఝాన్సీ అంధ మహిళల పొదుపు' సంఘంగా పేరు పెట్టుకున్నారు.

తమ సంఘం గూర్చి ఆ ప్రాంత నోడల్ అధికారికి తెలియజేశారు. ఇరవైమంది నిరుపేద అంధస్త్రీలలో వచ్చిన చైతన్యం అతడిని ముగ్ధుడ్ని చేసింది.

"మీరు పొదుపు సొమ్మును బ్యాంకులో జమ చేసుకోండి... ఈ సొమ్ము మీకు ఎవరికైనా అవసరమైతే వడ్డీకి తీసుకోవచ్చు. అసలు... వడ్డీ మళ్ళీ బ్యాంకులో జమ చేస్తుండాలి... ఈ విధంగా చేసినట్లయితే మీ సొమ్ము మరింతగా పెరుగుతుంది..." నోడల్ అధికారి సూచించారు.

ఆ మర్నాడు–

పొదుపు సొమ్ము పట్టుకుని నోడల్ అధికారి సిఫార్సు లేఖతో మహిళలంతా బ్యాంకుకు వెళ్ళారు.

కళ్ళు కనిపించకపోయినా బ్యాంకును వెతుక్కుని వచ్చిన ఇరవైమంది మహిళల్ని అందరూ ఆశ్చర్యంగా చూశారు. బ్యాంకు మేనేజరు వారందరినీ తన రూంలోకి ఆహ్వానించాడు. తర్వాత – "అధ్యక్ష కార్యదర్శులు ఏరి?" ప్రశ్నించారు.

ఇద్దరు మహిళలు ముందుకు వచ్చారు.

ఇద్దరికీ ఏమీ కనిపించడం లేదు.

"మీకు సంతకాలు వచ్చా?" ప్రశ్నించాడు.

"చదువుకోలేదు... వేలిముద్ర వేయగలం..." అన్నారు ఇద్దరూ. బ్యాంకు మేనేజర్ ఆలోచనలో పడ్డాడు.

"ఆర్థిక సంబంధమైన వ్యవహారం ఇది. డబ్బులు వేయడం, డ్రా చేయడం తరచూ జరుగుతుంది.

ఇద్దరూ నిశానీలు అయినా ఫర్వాలేదు... తెలిసిన వారి ఎండార్సుమెంటుతో డబ్బులు వ్యవహారాలు నడిపించవచ్చు. కానీ మీరిద్దరు అంధులే... ఎలా?" ప్రశ్నించాడు.

మహిళలంతా ఆలోచనలో పడ్డారు.

"మీ గ్రూపు ఆదర్శవంతమైనదే. అయినప్పటికీ దీనిని నడిపించడానికి చూపు సరిగా ఉన్న మహిళను సభ్యురాలిగా చేర్చుకోండి!" బ్యాంకు మేనేజర్ సూచించాడు. ఆ తర్వాత నిర్వహించవలసిన పుస్తకాలు పొదుపు చేయవలసిన విధానాలను వివరించాడు.

తర్వాత వారంతా అదే కాలనీలో మహిళలందరికీ తలలో నాలుకలా ఉన్న వృద్ధురాలు జయలక్ష్మిని కలుసుకున్నారు. అంతమంది అంధులు ఒకేసారి తన ఇంటికి రావడంతో ఆమె ఆశ్చర్యపోయింది.

"ఏమిటి సంగతి? ఏదైనా తగువా?" ప్రశ్నించింది.

"మేమందరం చూపులేని గుడ్డోళ్ళం.... పొదుపు సంఘం పెట్టుకున్నాం. చూపున్న మహిళని అధ్యక్షురాలిగా ఎన్నుకోమని బ్యాంకు మేనేజర్ చెప్పిండు... ఈ కాలనీలో ఏ కష్టమొచ్చినా పెద్దమ్మగా నువ్వే ఆదుకుంటావు. అందుకే ఈ సంఘాన్ని నడిపించమని నిన్నే కోరుకుంటున్నాం..." గ్రూపు మహిళలంతా కోరారు.

వారి అభ్యర్థన జయలక్ష్మి కాదనలేకపోయింది.

సంఘానికి కొత్త కార్యవర్గం జయలక్ష్మి అధ్యక్షురాలిగా ఏర్పడింది. కనకవల్లి కార్యదర్శిగా వెంకాయమ్మ కోశాధికారిగా ఎన్నుకున్నారు.

బ్యాంకుకు వెళ్ళి ఖాతా ప్రారంభించారు.

క్రమం తప్పకుండా పొదుపు సొమ్ము జయలక్ష్మికి అందించాలని... ఆమె ద్వారా రికార్డులు ఆర్థిక వ్యవహారాలు అధికారుల దగ్గరికి వెళ్ళడాలు వంటి పనులు చేయాలని నిర్ణయించుకున్నారు.

***

'ఝాన్సీ అంధ మహిళా పొదుపు సంఘం' బోర్డు ఆ కాలనీకి వచ్చే వారిని విశేషంగా ఆకట్టుకుంటుంది. నెలకు వెయ్యి రూపాయల పొదుపుతో ఆ సంఘం ఆదర్శవంతంగా తయారైంది. మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెరిగింది. వారిలో ముగ్గురు మహిళలు వైరు కుర్చీలు అల్లుతూ ఉపాధి పొందుతున్నారు. ఇతర మహిళలు వివిధ రకాల స్వయం ఉపాధి పథకాలు పొందుతున్నారు. ప్రభుత్వపరంగా లభించే వివిధ సదుపాయాలు అంధమహిళల తలుపులు కూడా తట్టాయి. జిల్లాలోనే ఆదర్శవంతమైన పొదుపు సంఘంగా గుర్తింపు పొందింది. ఒకప్పుడు లోకం చూడలేని మహిళలు ఉపాధితో కొత్త వెలుగులు సృష్టిస్తున్నారు. ఏ పనులు కావల్సి వచ్చినా అధికారుల వద్దకు నేరుగా వెళ్ళి విచారించి సాధించుకుంటున్నారు.

పరీక్షలు అయిపోవడంతో హాస్టల్‌కు సెలవులు ప్రకటించారు. ఎంత తొందరగా ఇంటికి వస్తానా తల్లి వెంకాయమ్మను కలుసుకుంటానా అని సత్య మనసు ఆతృత పడుతోంది.

కాలనీ సమీపించింది. గత ఏడాది హాస్టల్‌లో చేరే సమయానికి ప్రతి ఇంటి ముందూ వంట చేయడానికి కట్టెల మోపు ఉండేది. కానీ కట్టెలు కనిపించడం లేదు. ఆశ్చర్యంగా తన ఇంటిముందు మూడు రాళ్ళ పొయ్యికానీ... కట్టెలు కానీ కనిపించలేదు సత్యకు.

"అమ్మా!" ఆతృతగా పిలిచింది సత్య.

లోపలి నుంచి వెంకాయమ్మ తడుముకొని బైటికి వచ్చింది. "సత్యా! ఎప్పుడొచ్చావు?" ప్రశ్న నోటి నుంచి రాకముందు సత్య తల్లిని చుట్టుకుపోయింది.

"ఏమైనా తిన్నావా?" తల్లి మనసు ఆతృత.

"మధ్యాహ్నం హాస్టల్‌లో భోజనం పెట్టిన తర్వాతే పంపించారు..." జవాబు చెప్పి ఇంటిని పరిశీలనగా చూసింది. ఓ మూల గ్యాసు పొయ్యి, సిలెండరు కనిపించాయి.

"అమ్మా గ్యాసుతో వంట చేస్తున్నావా?"

"అవును తల్లీ... మేం పొదుపు సంఘం పెట్టుకున్నాం... మాకు గ్యాసుస్టవ్‌లు సిలెండర్లు ఇచ్చారు. కర్రల బాధ తప్పింది!" మూసుకుపోయిన వెంకాయమ్మ కళ్ళల్లో అదోలాంటి సంతృప్తి.

తర్వాత కూతురితో తమ అంధులందరూ పొదుపు సంఘంగా ఏర్పడిన సంగతి... సంఘం కార్యకలాపాలన్నీ వివరించింది. "మరో రెండు నెలల్లో మా గ్రూపుకు రివాల్వింగు ఫండు విడుదల అవుతుంది. ఆ వచ్చే సొమ్ముతో నీకు బంగారం గొలుసు చేయిస్తాను..." కూతురుతో ఆనందంగా చెప్పింది.

సత్య తల్లిని అల్లుకుపోయింది. కళ్లు లేకపోయినా, ముద్దు మురిపాలతో పెంచిన అమ్మప్రేమకు పరవశించింది. తాను బాగా చదువుకోవాలని హాస్టల్‌లో చేర్పించి ఎప్పటికప్పుడు తన అవసరాలు చూసిన అంధమాతప్రేమ ఆనందాన్ని కలిగించింది.

అప్రయత్నంగా సత్యకు దుఃఖం తన్నుకు వచ్చింది. తల్లిని పట్టుకుని ఏడ్చింది. ఆమె చీర కొంగుతో కన్నీటి తడిని తుడుచుకుంది. చీకటి చిక్కబడింది.

"అమ్మా! లైటు వేయనా?" అంటు స్విచ్చు నొక్కింది. లైటు వెలిగింది. పుట్టుకతో అంధురాలైన వెంకాయమ్మకు ఆ వెలుగు కళ్ళకు తగలలేదు....

"ఈ ఇంటి దీపానికి నువ్వు ఉండగా ఇంక లైటు ఎందుకమ్మా?" అంది ఆత్మీయంగా. ఈ మాటలు సత్య హృదయాన్ని, తాకాయి. తల్లిప్రేమకు మరోసారి కళ్ళు చిప్పిల్లాయి. ✤

పర్యవస్థ

(9వ పేజీ తరువాయి)

చిందగూడదు. మనుసులెవురో, జెంతువులెవరో సదువుకున్నోరు తమకి తెల్దా...? మాకు మాత్రం ఇది నరదాయా? అదిగో, ఆడికి తెలిసేట్టు సెయ్యాలనుకున్నాం. సంపుకోవడం ఒక్కటే దోవ అనియెంచుకుంటే - నువ్వేగాదు అందుకు మీమూ సిద్ధమేన్రా అని సూపాలనుకున్నాం" అని గర్జించి చేతిలోని ఆయుధాల్ని బయటికి విసిరేసాడు. మిగిలిన వాళ్ళూ ఆయుధాలు విసిరేసి విసురుగా తమ ఊరివేపు నడిచేరు.

అందరూ వెళ్ళిపోయాక వేట నుంచి తప్పించుకున్న పులిలా బయటికి వచ్చేడు నిత్యానంద నాయుడు. ప్రాణభీతి పోయాక అభిజాత్యం గుర్తొచ్చింది. ప్రవాహంలో గడ్డిపూచను కూడా ప్రాణదాతలా భావించేట్టు యీ ఉపాధ్యాయుల సాయాన్ని అర్థించినందుకు మనసులో ఆత్మన్యూనత బాధించసాగింది.

గదిలోంచి బయటికొచ్చి భుజానికి తగిలిన గాయాన్నోసారి కసిగా చూసుకున్నాడు.

"డాక్టరే వొస్తాడు. మనమెళ్ళక్కరలేదు. నా బండి ఆ రోడ్డు మీద పడిపోయింది. మీ దగ్గరెవరిదగ్గరేనా బండి వుంటే రోడ్డు కాడ దింపండి" అన్నాడు నిత్యానందనాయుడు.

తిరుమలరావు మాస్టారు లూనా తెచ్చి నిల్చున్నారు. విఘ్నేశ్వరుడు చిట్టెలుకను చూసినట్టు ఆ వాహనాన్ని చూసి కూర్చొని... "దేవుడే ఆళ్ళకి భూమిలివ్వలేదు. మనమిచ్చేస్తామా? చుక్కలు తెగాల" అని చెప్పి తిరుమలరావుని లూనా పోనీయమన్నాడు.

ప్రళయం వచ్చి వెలిసినట్లయ్యింది. హెడ్మాస్టరు అప్పుడు నుదిటి మీద చేత్తో స్పర్శించుకుంటూ...

"యీ నక్కాలుకి బదిలీ చేయించుకోవడమంత తెలివితక్కువ పని మరొకటి లేదు" సీట్లోకి వెళ్ళిపోయారు.

గ్లాసుతో టీ పట్టుకు అలాగే వుండిపోయి, జరిగినదంతా ఉద్వేగంతో చూసిన సరోజినమ్మ అప్పుడు తేరుకొని...

"మేస్టుగారూ టీ చల్లగయిపోయింది"... తాగీమంటే తగువుకాడికి పారొచ్చినారు.. ఎచ్చబెట్టి తెచ్చీదా... మీరే వొస్తారా.'' సరోజినమ్మ విసుగ్గా...మేస్టుగోరూ....? వులకరూ... పలకరేటి? బాగోతమయిపోయి బాగోతగాడెళ్ళిపోయినా... మైకు సెట్టోటిలాగ... నిలబడి పోనారేటితగాను..." అని కదిపింది.

అప్పటికి తేరుకున్నాడు. టీ వేడిజేసి తెమ్మన్నాడు. మేథ్స్ ప్రసాద్ గారితో కలిసి మళ్ళీ ఫారాలు నింపే పనిలో దిగాడు. క్లాసులో పిల్లలు జరిగిన ఘటనను గుసగుసగా చర్చించుకుంటున్నారు. కాసేపటికి గార్లె దానయ్య లేచి

"మాస్టారు మంచి పని చేశారు... మా అయ్య, మా వోళ్ళు నాయుడోడ్ని నంపేత్తారేటోనని భయపడిపోయేను..." లాంగ్ బెల్ మ్రోగింది... పుస్తకాలు, సంచీలు కేరేజీలు, రెక్కలు గొట్టుకుగూళ్ళు కెగిరే పక్షులయినాయి.

మరో విడత ఫారాలు నింపేరు ప్రసాదు, చంద్రశేఖర్. నిరక్షరాస్యులు విడత విడతకూ తగిపోతున్నారు. క్లాసులు చెప్పే సమయమూ తగ్గిపోతుంది టీచర్స్‌కి. విద్యార్థులేమవుతున్నారో గమనించే సమయం తగ్గిపోతుంది. పక్షం రోజులు గడిచాక ఊర్నించి సైకిల్ మీదొస్తుంటే దోవలో యెక్కడా దానయ్య కన్పించలేదు. ఆ ఊరి సహచరులు... కన్పించేరు. సైకిల్ స్లోజేసి...

''దానయ్య కనిపించలేదమ్రా? ఏమయ్యేడు?" అనడిగేడు వారిని. సహచరులు... మొహాలు చూసుకున్నారు. ఎవరూ జవాబు చెప్పడం లేదు. చంద్రశేఖర్ రెట్టించాడు. అప్పటికి వారిలో ఒకడు..

''భూమి తగువు ఆ తరువాత ముదిరిపోయింది..... నిత్యానంద నాయుడు కౌలు రైతులిద్దర్ని సాలలో పడుకుంటే చంపీసాడు. రైతులేమో నాయుడి అన్నదమ్ముడ్ని చంపీసేరు. నాయుడు బతికిపోయేడట. ఆడు బతికితే యిటు ఎవర్ని సంపేత్తాడోనని రైతులు పారిపోయారు. దానయ్య గూడా..." అని చెప్పేడు. చంద్రశేఖర్ ఆశ్చర్యపోయేడు. సైకిల్ జోరు పెంచి స్కూలు వైపు ప్రయాణించేడు చంద్రశేఖర్ దానయ్య గురించే ఆలోచిస్తూ...

ఊరిముందరలో తరాలుగా నిలబడిపోయిన ఊరుమ్మడి పరికరంలా కన్పించింది స్కూలు! గానీ ఆ పరికరం ఊరిని ప్రభావితం చేస్తోందా...? ఊరు ఆ పరికరాన్ని ప్రభావితం చేస్తుందా....? ప్రశ్న మార్కు మొహంతో స్కూలు చేరాడు. అప్పటికే మేథ్స్ సార్ గతంలో నింపిన గణాంక ఫారాలు పరిశీలిస్తున్నారు. చంద్రశేఖర్ వాట్ని తీసుకొని ఈ గణాంకలో ట్రాష్... యీ విద్యాక ట్రాష్. పదండి ఊర్లోకి వెళ్దాం. అక్కడి గణాంకాలతో నింపుదాం. అక్కడ నేర్చుకున్నదాన్ని పిల్లలకు నేర్పుదాం పదండి..." అని ఉద్వేగంగా పలికేడు.

మేథ్స్ ప్రసాద్ అర్థం గాని గణితంలా చంద్రశేఖర్ వైపు చూసేడు.. ✤

కలల రాజ్యం...

లక్ష్మి

ఆస్తమానం-

కలల్లో బతకడం కూడా చిరాగ్గానే వుంటుంది! వెరైటీ కోసం అప్పుడప్పుడు కలలు కంటూ ఉండాలి. అందమైన కలలు లేని నిద్ర కూడా బోరుగానే తగలడొచ్చు!

కలంటె ఏమిటి?

టిక్కెట్టు లేకుండా చూసే సినిమా!

జీవితం నిస్సారంగా నడుస్తున్నప్పుడు - అందమైన కల ఒక వరమవుతుంది! కనీసం ఆ కాసేపైనా కలలో కులాసాగా గడిపే అవకాశాన్ని ఎందుకు కాదనాలి?

రోజుకో కల రాకపోయినా -

మా వారికి కలల తాకిడి ఎక్కువగా వుంటుంది!

ఆయన మాటల్లోనే-

ఆయనకనే కలల వైభవం వినండి!

"రోడ్డు మీద నడుస్తుండగా అకస్మాత్తుగా వంద కాగితం కనిపిస్తుంది. అది తీసుకోగానే మరో వంద కాగితం ఆ పక్కనే కనిపిస్తుంది. అదీ తీసుకుంటాను!

ఆ విధంగా అడుక్కో వంద కాగితం దొరుకుతుంది!

ఆ కాగితాల్ని తీసుకోలేక అవస్థ పడుతూ - ఆ అవస్థలోనే ఆనందం అనుభవిస్తూ ఉక్కిరి బిక్కిరైపోతాను. వంద కాగితాల్తో జేబులు నిండి పోతాయి. దోసెళ్ళు కూడా నిండిపోతాయి!

చాలా నోట్లు రోడ్డు మీద ఇంకా కనిపిస్తూనే వుంటాయి!

అందుబాటులో సంచులు లేనందుకు చింతగా వుంటుంది. దొరికిన లక్షల్తో తృప్తి పడలేను. కోటానుకోట్లు చేతికి చిక్కకుండా పోతున్నందుకు బెంగపడతాను!"

అదండీ... మా వారి కలల రాజ్యం.

కలల్లో కూడా డబ్బు మీద మమకారాన్ని వదులుకోలేని దౌర్భాగ్యమని చెప్పనుగానీ - డబ్బు మీద కాంక్షని సిగ్గుపడకుండా చెప్పగలిగినందుకు మా వారి నిజాయితీని నేను మెచ్చుకుంటాను!

కలలు ముఖ్యంగా రెండు రకాలు!

కొన్ని కలలు తియ్యగా ఎంతో మధురంగా వుంటాయి. వాటిని బంగారు కలలని పిలుచుకుంటాం!

ఆ జాతి కలల్లో బిజీగా వున్నప్పుడు -

తెల్లవారిపోయినా... ఎవరైనా తట్టి నిద్రలేపినా... గొప్ప దుఃఖంగా వుంటుంది!

మనకై మనమే నిద్రలేస్తే మనల్ని మనం బండబూతులు తిట్టుకుంటాం. పనిగట్టుకుని మనల్ని ఎవరైనా నిద్రలేపితే వాళ్ళ మీద విరుచుకుపడతాం!

మళ్ళా మళ్ళా కనేందుకు బంగారు కలలు అనుకున్నప్పుడల్లా అనుగ్రహించవద్దూ?

రెండో రకం కలలు-

భయంకరంగా కడు దారుణంగా వుంటాయి!

వీటిని పీడకలలని పిలుస్తుంటాం. ఈ టైపులో కలల్తో హింస పొందుతున్నప్పుడు - మనల్ని ఎవరైనా తట్టి నిద్రలేపితే అదృష్టవంతులవుతాం!

లేనిచో-

కల కంటున్నంత సేపూ కలత పడతాం. గుండెలవిసేలా భయపడి బాధపడతాం. ఆ బాధ ఎక్కువైపోతే బాల్చీ తన్నేస్తాం. అది వేరే విషయం!

కల వచ్చినప్పుడు -

గుట్టుగా కనేయడం శ్రేయస్కరం!

కలవరింతలు అన్ని వేళలా అనుకూలించవు. కలవరించేప్పుడు - కలగనే మనిషికి ఏమి కలవరిస్తున్నాడో తెలిసే ఛాన్సుండదు!

ఇంటో మిగతా జనాభా - మేలుకుని వుంటే - మన కలవరింతల్ని రేడియోలో నాటకం వింటున్నట్టు వింటారు!

మా చాముండేశ్వరి ఉత్తమ ఇల్లాలు!

దాని భర్త మాత్రం ఛండశాసనుడు!

తరచూ చాముండేశ్వరిని అనేకమైన ఆఫ్టరాల్ కారణాలతో చెయ్యి చేసుకోవడం అతనికి అలవాటు!

కలలో కూడా కొడుతూ వుంటాడో ఏమో?

చాముండేశ్వరి ఆ వైభవాన్ని కలవరిస్తూ వుంటుంది!

నన్ను కొట్టే మీ చేతులు పక్షవాతమొచ్చి పడిపోతాయని కలవరిస్తుంది. నన్ను తిట్టే మీ నోట్లో పురుగులు పడతాయని శపిస్తుంది!

ఆవేళకి -

అతను గాఢ నిద్రలో వుండి వుంటే సరేసరి!

మేలుకునే వుంటే మాత్రం ఓర్చుకోలేడు కదా!

చాముండేశ్వరిని నిద్రలేపి చెంపలు వాయిస్తూ వుంటాడు. ఈ విధంగా పాపం మా చాముండేశ్వరి రెండు విడతలుగా అతన్తో దెబ్బలు తింటూ వుంటుంది!

చిన్న తప్పు చేసినందుకో తడవ!

కలవరించిన పాపానికి ఇంకో తడవ!

మగవాళ్ళ కలవరింతలు మహాఘోరంగా వుంటాయి. వాటికి సెన్సారుండదు. "అలివేణీ" అని అందంగా కలవరిస్తారు. మరో తడవ పేరు మారిపోతుంది. నీలవేణీ అని నీటుగా కలవరిస్తారు!

నిలకడ లేని మగమనిషి అంతే!

రోజుకో పార్టీ మారిపోతూ వుంటాడు!

కలల గోలతో మనకి బోలెడు సాహిత్యముంది. కవి కుమారులు ఎల్లప్పుడూ కలల్లోనే విహరిస్తుంటారు. ఇంటో వున్న ఇల్లాల్ని పట్టించుకోరు. కలల్లో కనిపించే కలల రాణి మీద దస్తాల కొద్దీ కవిత్వం రాస్తుంటారు!

కలలెందుకు వస్తాయని మా జానకిని అడిగేను!

తిన్నదరక్కపోతే అట్లాగే వస్తాయని నా మీద విరుచుకుపడింది. తిని తొంగోడంలో సుఖపడే జాతికి కలలెక్కువని తిట్టింది. కలలు కనేవాళ్ళందర్నీ కాల్చిపారేయాలన్నది! వామ్మో!

జానకికి కలలొస్తాయో రావో నాకు తెలీదు. కలలు రాని మనిషంటూ భూలోకంలో వున్నాడంటే ఎందుకో నమ్మశక్యం కావడం లేదు!

రుక్మిణి

కౌపీన సంరక్షణం

నేను మేడమెట్లెక్కి ఆద్వాన్నంగారి గదిలోకి అడుగు పెట్టంగానే వారు చాలా వింతగా వింత పనిలో నిమగ్నమయున్నారు. నన్ను గమనించనే లేదు. నేను కుర్చీలాక్కుని వారి ఎదురుగా కూలబడ్డాను. వారేం చేస్తున్నారో చూద్దునుగదా... ఒక పొడవాటి అంగవస్త్రం చిల్లులు పడింది కాబోలు.. ఆ చిరుగులకు సూదీదారం అందుకుని మాసికలు కుడుతున్నాడు. వారి రోజువారీ చర్యల్లో ఇది నిజంగా వింతేమరి! నేను ఒకసారి సకిలించి నా ఉనికిని చాటాను. వారు కన్నెత్తి నా వంక చూసి తిరిగి కుట్టులో మునిగిపోయారు.

"గురూగారూ... ఏం చేస్తున్నారు"? వినయంగా అడిగాను.

"మూర్ఖుడా... కనిపించడంలా! కుడుతున్నాను". వారు కర్కశంగా బదులిచ్చి "అయిపోవచ్చింది" అని ముక్తాయింపు ఇచ్చారు. అది ఏమిటి కావచ్చు - తువాలా... అబ్బెబ్బే... కాదు... మరి...? ఓహో... "కౌపీనం" కావచ్చు. నేను మనసులోనే గొణిగినా వారు పనిగట్టి "ఏంటీ?" అని తీవ్రంగా అడగడంతో నేను తడబడ్డాను. వారు పని ముగించి - నాకేసి ప్రేమగా చూశారు. నాక్కాస్తంత ధైర్యం వచ్చింది.

"ఈ మధ్యన మీ కార్యక్రమాలేంటి సార్? విశేషాలేమైనా వున్నాయా?" వుత్సుకతగా అడిగాను.

"ఓ పది సూత్రాల పథకం గోవాలో ప్రకటించాం! దాని ప్రకారం దేశంలో తిరిగి మేం బలపడబోతున్నాం! దాని మీదనే విస్తృతమైన చర్చ జరిగింది."

"ఆహా... ఇక మీ 'పచ్చి హిందుత్వ' ఎజెండాను పూర్తి స్థాయిలో అమలుచేసి దేశంలోనే మెజారిటీ మతస్థుల మనోభావాలను బాగా ప్రభావితం చేయబోతున్నారన్నమాట... భలే!" నేను అమాయకంగా అనగానే వారు నా వంక గుర్రుగా చూశారు.

"మీలాంటి కుహనా లౌకికవాదులతో వచ్చే పీకులాట ఇదే! పచ్చి హిందూత్వం... పాలిపోయే హిందూత్వం... ఛ... ఛ... (కాసేపు కండ్లు మూసుకున్నాడు) మేం ఎన్డీయేనే కొనసాగించదలుచుకున్నాం. ఈ దేశానికి ఎన్డీయేనే రక్ష?.. మార్గం... దిక్కు... గతీ!

"కౌ...పీ...నం..!" నానోట్లో నుండి అతి హీనస్వరంతో, అతి చిన్నగానే ఆ మాటలు వెలువడ్డాయి. ఆయన ప్రశ్నార్థకంగా నాకేసి చూశారు. అదేమిటో వారికి అర్థం కాలేదనుకుంటా!

"హిందూత్వ కాదు. మేం మొదటి నుండీ 'జాతీయత' మరియు 'అభివృద్ధి' సిద్ధాంతాల మీదనే కొనసాగుతున్నాం. అదే మా వూపిరి. ఇదో రహస్యం (చెవిదగ్గిర నోరు పెట్టాడు) అసలీ 'అభివృద్ధికి' మూలం 'జాతీయత' - జాతీయ సిద్ధాంతానికి ఆయువు అభివృద్ధి - ఈ రెండూ పడుగు పేకల్లా కలిసిన సిద్ధాంతమే 'హిందూత్వం' - అది మరెక్కడో లేదు - హహ్హహ్హహ్హ..." తన తెలివితేటలకూ... వాక్చాతుర్యానికీ తానే అబ్బురపడుతూ ఆహాలు ప్రతిధ్వనించేలా పెద్ద పెట్టున నవ్వసాగాడు. - నాకెందుకో ఆ 'కౌపీనం' అనే పదం వూరికే మనసును దొలిచి పారేస్తుంది. ఒక వందసార్లయినా దాన్ని బిగ్గరగా బయటకు కక్కలేకపోతే నా పొట్ట పేలిపోయేలాగుంది. వారు నవ్వాపి నా వంక జాలిగా చూశారు.

"నాకేమీ అర్థం కాలేదు. 'అభివృద్ధీ - జాతీయతా' ఏంటి?" అని మనుసులో కొసితీరా కౌపీనం... కౌపీనం' అని పళ్ళు గిట్టకరిచి గొణుగుతూ అన్నాను.

"ఒరే అబ్బాయీ... 'హిందుత్వం' అంటే చాలా కర్కశంగా తోచడం వల్లే మరిన్ని ఇబ్బందులు వచ్చి పడ్డాయి. అందుకే దీనికి 'సంపూర్ణ మానవతావాద దృక్పథం' అనే ముసుగు తగిలించాలని మా కీర్తిశేషులైన మహామహులు ఉద్బోధించారు. ఏది ఏమైనా మా పార్టీ -మా జాతీయ కార్యనిర్వాహక సంస్థ కలిసిమెలిసే పని చేస్తాం! అయితే ఇటు ఈ కాంగ్రెసూ... అటు కమ్యూనిస్టులూ కలిసి అస్సలు మా వునికే లేకుండా చేయడానికి భారీ కుట్రలు పన్నుతున్నారు. ఈ యు.పి.ఏ. ఒక పెద్ద బోగస్... అపవిత్ర కలయిక!"

"మీ యన్డీయే మాత్రం మీకు అలాంటి 'కౌపీనం' కాదా!" లటుక్కుమని అనేశాను. ఆయన కనుబొమ్మలు ముడిపడ్డాయి. తీక్షణంగా నాకేసి చూశారు. "కౌపీనం... ఎంపీనం... ప్లీనం... ఛ... ఛ... మా ఎజెండాలో అవినీతిపరులకూ... మతతత్వవాదులకూ గల అక్రమ కలయికను ఎండగట్టే కార్యక్రమం తీసుకుంటున్నాం...!"

ఎంతబిగబట్టినా ఆగకుండా నా నోట్లో నుండి "కౌ..పీ...నం" అన్న పదం చాలా హీనస్వరంతో బయటపడింది. ఆయనగారు మండిపడుతూ నా వంక చూశాడు. తర్వాత అనవసరంగా అతిగా ఉద్రేకపడిపోయాడు.

"ఈ దేశంలో కొన్ని పార్టీలు పవిత్రమైన రాష్ట్రీయ స్వయం సేవకుల సంఘాన్ని ఒక పక్క ఏవగించుకుంటూ... అటు ఐ.ఎస్.ఐ. ఉగ్రవాదులను చంకనెత్తుకుంటున్నారు. ఇదేం న్యాయం... మన దేశం ఇక అభివృద్ధి చెందేదెట్లా? 'జాతీయతాభావం' వెల్లివిరిసేదెట్లా?"

"ఆహాఁ ఈ జాతీయవాదం అంటే లౌకికవాదమే గదా!" దానికి ఆయనగారు రెండు గుటకలు మింగాడు. నిటారుగా లేచి హాలులో అటు ఇటు పచార్లు చేశాడు.

"చూడబ్బాయ్! మేము ఈ మైనార్టీలను చాలా దగ్గర చేసుకోవడానికి ఎన్నో ప్రణాళికలు ముందుకు తెస్తున్నాం! అటు చూడు ఆం.ప్ర. ముఖ్యమంత్రి మైనార్టీ ముస్లిములకు అయిదు శాతం రిజర్వేషన్లు ప్రకటించి అంతా కంపుకంపు చేశాడు. వాండ్లను మా కన్నా ఎక్కువగా దువ్వడానికి అట్లా కలకలం సృష్టించాడు. అదేంబాగు! అయితే జాగ్రత్తగా విను - మేం మైనార్టీ ముస్లింల కోసం వాళ్ళు తమ పవిత్ర 'హజ్' యాత్రకు పోయే ఖర్చులో సబ్సిడీ ఇవ్వాలని చూస్తున్నాం. ఎంతమందికైనా సరే! ఇకముందు మక్కా మదీనా యాత్రలకు పోదలుచుకుంటే ఆ ఖర్చునంతటినీ భరించడానికి తగిన సిద్ధాంతాన్ని-ప్రణాళికనూ రూపొందిస్తున్నాం!"

నేను కొయ్యబారిపోయాను. మైనార్టీ ముస్లింల మీద ఎందుకింత ప్రేమ! అదేమాట పైకనేశాను. వారు విషపు నవ్వోటి క్రూరంగా నవ్వారు.

"దరిద్రుడా... బుద్ధిహీనుడా! నీకసలు బుర్రలేదు. (రహస్యంగా) ఇవాళ ఇట్లా మైనార్టీలను వాళ్ళ పుణ్యక్షేత్రాలకు మా ఖర్చు మీదే పంపి అట్లా అలవాటు చేస్తాం. తర్వాత కట్టగట్టి అందర్నీ ఒక్కసారిగాకుండా - విడతలు విడతలుగా ఈ దేశాన్నుండే సాగనంపుతామన్నమాట! అందుకే యన్డీయే మళ్ళీ అధికారంలోకి రావాలి! హహ్హహ్హా...!"

"కౌపీనం"! ఈసారి గట్టిగానే అన్నాను. ఆయనగారు రౌద్రంగా నాకేసి చూసి 'అదేంటని' గదిమారు. నేను టేబిలు మీది అతుకుల అంగవస్త్రాన్ని చూపాను.

"అదే గోచీ... చిల్లులు పడ్డ బుడ్డగోచీ... మీ లుకలుకల సంసారం. యన్డీయే - అహాఁ... వున్న గోచీ వూడిపోతుంటే దాన్ని ఎట్లా బిగబెట్టి అదిమి పట్టుకోవాలో అర్థం గాక తికమకపడుతున్నారు. అందుకే చీలికలు కాబోతున్న దాన్ని బతికించే ఆరాటం!" అట్లా అని అర్జంటుగా మెట్లు దిగి బజార్లోకి వచ్చిపడ్డాను!

'పక్షవాతం' (స్ట్రోక్) ఎలా వస్తుంది ?

స్ట్రోక్! పక్షవాతం! ప్రస్తుతం ఇది ప్రపంచ వ్యాప్త ప్రజారోగ్య సమస్య. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలో ఎక్కువగా అనారోగ్యానికి, అంగవైకల్యానికి, మరణాలకు కారణమవుతున్నది. భారతదేశంలోనూ పక్షవాతం బాధితుల సంఖ్య తక్కువేమీ కాదు. మరణాల సంఖ్య కూడా అధికంగానే వుంటోంది.

డాక్టర్ వి.రామతారక్ నాథ్,
ఎమ్.డి., డి.ఎమ్., న్యూరోఫిజీషియన్

నేడు ప్రతి 1000 మందిలో ముగ్గురు పక్షవాతానికి గురవుతున్నారు. ఆసుపత్రులలో అడ్మిట్ అవుతున్న ప్రతి 100 మరణాలలో 10-12 మంది పక్షవాతం వల్లే మరణిస్తున్నారు. మొత్తం పక్షవాతం బాధితుల్లో మూడోవంతు బాధితుల్లో మూడు వారాల్లో మరణించడం జరుగుతుంది. 48 శాతం బాధితులు సంవత్సరం లోపు మరణిస్తున్నారని గణాంక వివరాలు తెలుపుతున్నాయి.

స్ట్రోక్ ఎలా వస్తుంది ?

పక్షవాతం (స్టోక్) మెదడుకు రక్త సరఫరాలో అసాధారణతల వల్ల వస్తుంది. దీనిని రెండు రకాలుగా విభజించవచ్చును.

1. ఇస్కీమిక్ స్ట్రోక్ :

మెదడులోని రక్తనాళాలలో రక్త సరఫరాకు అంతరాయం ఏర్పడడం వల్ల ఇది వస్తుంది. రక్తనాళాల గోడలు వయస్సుతో పాటు వచ్చే సహజ ఎథిరోస్కిరోసిస్ వల్ల మందమెక్కి రక్తనాళ ప్రవాహ మార్గం సన్నబడిపోతుంది. అందువల్ల ఆ రక్తనాళాలలో రక్తం గడ్డకట్టే అవకాశాలు పెరిగి, సెరిబ్రల్ త్రాంబోసిస్‌కు దారితీస్తాయి. దీనివల్లనూ... గుండెలో, పెద్ద రక్తనాళాలలో అసాధారణతల వల్ల, రక్తం అసహజంగా గడ్డకట్టి, ఆ గడ్డలు రక్తం ద్వారా ప్రవహించి చిన్న రక్తనాళాలలో రక్త ప్రవాహానికి అడ్డుపడడం (సెరిబ్రల్ ఎంబాలిజమ్) వల్లనూ.. ఇస్కీమిక్ స్ట్రోక్ సంభవిస్తుంది. నేడు సంభవిస్తున్న మొత్త స్ట్రోక్‌లలో 80-85 శాతం ఈ రకం స్ట్రోక్ వుంటుంది.

2. హెమరేజిక్ స్ట్రోక్

ఇది అధిక రక్తపోటు వలన మెదడులోని రక్తనాళాలు ఎథిరోస్కిరోసిస్‌కు గురై పెళుసుగా మారి చిట్లడం వలన, కొంత మందిలో పుట్టుకతోనే రక్తనాళాలలో అసాధారణ రక్తనాళ వ్యాస పెరుగుదలలు (ఎన్యురిజమ్‌లు) కలిగి వుండడం వల్ల అవి చిట్లి, హెమరేజిక్ స్ట్రోక్ సంభవిస్తుంది. మొత్తం స్ట్రోక్‌లలో ఈ రకం స్ట్రోక్ 15-20 శాతం వరకూ వుంటుంది.

మెదడులో ఏ భాగానికి రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళం దెబ్బతింటే ఆ భాగం మెదడు దెబ్బతిన్న ప్రాంతాన్ని బట్టి స్ట్రోక్ లక్షణాలు ఆధారపడి వుంటుంది. శరీర అవయవాల కదలికలు మెదడులోని వివిధ ప్రాంతాల అధీనంలో వుంటాయి. ఆయా భాగాలు రక్తహీనతకు గురై నశించినప్పుడు, ఆ భాగాలు పని చేయలేవు. అందువల్లనే ఆయా అవయవాలు శక్తిని (పవర్) కోల్పోతాయి. స్ట్రోక్ విషయంలో అదే జరుగుతుంది.

లక్షణాలు ఎలా వుంటాయి :

పక్షవాతం ఒక జీవన్మరణ





ఆరోగ్య సమస్య. నేడు పక్షవాత లక్షణాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో వుంది. సకాలంలో, తొలిదశలోనే లక్షణాలను పసిగట్టగలిగి, చికిత్స పొందగలిగే ఆరోగ్య నష్టాలను చాలా వరకు నిరోధించవచ్చు. ఇంతకుముందే చెప్పినట్లుగా స్ట్రోక్ లక్షణాలు రక్తసరఫరా లోపం వల్ల మెదడులో ఎంతభాగం దెబ్బతిన్నదన్న అంశం మీద ఆధారపడి వుంటాయి. మెదడులోని కీలకమైన భాగాలలో ఎక్కువ శాతం మెదడు కణజాలం దెబ్బతింటే, రోగి కోమాలోకి వెళ్లడం జరుగుతుంది. ఒక కాలు, ఒక చెయ్యి లేదా ఒకవైపు కాలు, చెయ్యి బలహీనమై, స్వాధీనం తప్పడం, మాట తడబడడం, అయోమయంగా మాట్లాడడం, కంటిచూపు హఠాత్తుగా కోల్పోవడం, తల తిరగడం, మింగుడు పడకపోవడం, మూతి ఒకవైపుకు వంకర పోవడం, అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు రావడం, నడకలో తూలుడు వంటి లక్షణాలు స్ట్రోక్‌లో వుంటాయి.

స్ట్రోక్ 'రిస్క్ ఫ్యాక్టర్స్' ఏమిటి ?

స్ట్రోక్ రిస్క్ ఫ్యాక్టర్స్‌లో 'రక్తపోటు' ప్రధానమైనది. స్ట్రోక్‌కు గురవుతున్న వారిలో అత్యధికులు రక్తపోటు గలవారేనని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. కొన్ని రకాల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, ధూమపానం, రక్తం గడ్డకట్టే విధానంలోని అసాధారణ మార్పులు, గర్భనిరోధక మాత్రలు ఇతర రిస్క్ ఫాక్టర్‌లు. వయస్సుకు మించిన బరువును కలిగి వుండడం, అధిక శాతం కొలెస్టరాల్ కలిగి వుండడం, రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులలో మానసిక ఒత్తిడి, ఆందోళనలు కూడా స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయి. రక్తపోటు గలవారిలో పక్షవాతం వచ్చే అవకాశాలు నాలుగు నుంచి ఆరు రెట్లు, మధుమేహం గలవారిలో మూడు రెట్లు అవకాశం వుందని ఎక్కువ ఆసుపత్రుల గణాంక వివరాలు తిరగేస్తే తెలుస్తోంది. ధూమపానం వల్ల రక్తనాళాలలో కొవ్వు పదార్థాలు చేరి అవి మూసుకుపోవడం వల్ల స్ట్రోక్ సంభవిస్తుంది.

టి.ఐ.ఎ. - స్ట్రోక్ వార్నింగ్ చిహ్నం

ట్రాన్సియంట్ ఇస్కీమిక్ ఎటాక్ - టి.ఐ.ఎ.ను స్ట్రోక్ వార్నింగ్ చిహ్నంగా (వార్నింగ్ సైన్ ఆఫ్ స్ట్రోక్)గా పేర్కొంటారు. ఒక నిముషం నుంచి కొన్ని నిమిషాల వరకు హఠాత్తుగా స్ట్రోక్ వంటి లక్షణాలు బయటపడి మళ్ళీ తేరుకొని మామూలు స్థితికి రావడాన్నే టి.ఐ.ఎ. అంటారు. ఈ చిహ్నాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. మెదడులో రక్తప్రసరణకు తాత్కాలిక అంతరాయం వల్లనే ఈ చిహ్నాలు బయటపడటం జరుగుతుంది. స్ట్రోక్ ఏ వయస్సు వారికైనా రావచ్చును. వయస్సు పెరిగే కొద్ది రిస్క్ ఫ్యాక్టర్లు, స్ట్రోక్ అవకాశాలు పెరుగుతుంటాయి. అమెరికాలో స్ట్రోక్‌కు గురవుతున్న వారిలో 80 శాతం బాధితులు 65 ఏళ్ళ పైబడిన వారే కాగా, ప్రస్తుతం భారతదేశంలో ఎక్కువ మంది 40 సంవత్సరాల వయసుకే స్ట్రోక్‌కు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నది. స్త్రీలతో పోల్చితే పురుషులలో స్ట్రోక్ ఎక్కువగా కనిపిస్తుంది.

స్ట్రోక్ - నిర్ధారణ పరీక్షలు

ఒకప్పుడు స్ట్రోక్ నిర్ధారణ కేవలం లక్షణాలపైనే ఆధారపడి వుండేది. లంబార్‌పంక్చర్ ద్వారా వెన్నులో నీరు తీసి పరీక్షించినా, సబ్ ఎరక్నాయిడ్ హెమరేజ్‌ను మాత్రమే తెలుసుకునే అవకాశం వుండేది. ఇప్పుడు స్ట్రోక్ నిర్ధారణ, అత్యంత సులభతరమైపోయింది. సి.టి.స్కాన్, ఎం.ఆర్.ఐ. స్కాన్‌లు వచ్చాక కొన్ని నిమిషాల వ్యవధిలోనే స్ట్రోక్‌ను నిర్ధారించే అవకాశం ఏర్పడింది. అయితే ఈ స్కానింగ్ పరీక్షలు కొంతమేరకు ఖరీదైనవే అని చెప్పక తప్పదు. అయితే సామాన్యులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రధాన బోధన ఆసుపత్రులలో సి.టి.స్కాన్ యూనిట్‌లను ఏర్పాటు చేసే ప్రయత్నంతో వుంది.

స్ట్రోక్-ఆధునిక చికిత్సా పద్ధతులు:

స్ట్రోక్ అత్యవసర ప్రాణాపాయ ఆరోగ్య సమస్య కనుక వెంటనే చికిత్స పొందాలి. స్ట్రోక్‌కు గురైన మొదటి నుంచి ఆరు గంటలలోపు చికిత్స ప్రారంభించగలిగితే జరిగే నష్టాన్ని చాలా వరకు అరికట్టవచ్చును. చికిత్స ప్రారంభించే ముందు సంభవించిన స్ట్రోక్ ఇస్కీమిక్ స్ట్రోకా. హెమరేజిక్ స్ట్రోకా? అన్న విషయం నిర్ధారించుకోవాలి. పై రెండు రకాల స్ట్రోక్‌లకు నేడు అనేక ఆధునిక చికిత్సా సదుపాయాలు లభ్యమవుతున్నాయి. ప్రత్యేక 'స్ట్రోక్ కేర్ యూనిట్‌లు' కూడా అందుబాటులోకి వచ్చాయి. స్ట్రోక్ నుంచి కోలుకున్నాక మరలా స్ట్రోక్ రాకుండా మందులు వాడాల్సి వుంటుంది. ఫిజియోథెరపీ, స్పీచ్‌థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీలు, సైకలాజికల్ సపోర్ట్ స్ట్రోక్ బాధితులకు అవసరమవుతాయి. ❖



(హెల్త్‌హెల్ప్ సౌజన్యంతో)

పుస్తక పరిచయం

సెప్టెంబర్ 17 విమోచన దినం కాదు

సెప్టెంబర్ 17 నిజాం స్టేట్‌పై నెహ్రూ ప్రభుత్వ సేనాపతి (హోంశాఖామాత్యులు) సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీసు చర్య తీసుకున్న రోజు. తెలంగాణా పోరాట యోధులనూ, రైతాంగ పోరుని అణచివేయడమే దాని వెనకున్న అసలు విషయం. తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన దాదాపు ఐదేళ్ళ పోరాటం సాగింది. 4,000 మంది ప్రాణాలర్పించారు. 3 లక్షల ఎకరాల భూమి దున్నేవాడికే దక్కింది. 3 వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పడి ఎర్రజెండా ఎగిరింది. ఈ తెలంగాణా "నా తెలంగాణ కోటి రతనాల వీణ"గా ప్రజాకవిత్వమయ్యింది. "తెలంగాణా సాయుధ పోరాటం – భారత విప్లవానికి వేగుచుక్క"గా చరిత్రకెక్కింది. ఆ చరిత్రకు మసిబూయాలనే నెపంతో సెప్టెంబర్ 17ను "తెలంగాణా విమోచన దినం"గా బిజేపేయ సంఘ పరివార శక్తులు ఆ రోజు, ఆ వారం సభా కార్యక్రమాలు తలపెట్టారు. తెలంగాణా పోరాటంలో హిందూ దేశ్‌ముఖ్‌లు, జమిందార్లు, ముస్లిం నవాబ్‌లు కలసి హిందూ, ముస్లిం పేద రైతుల్ని దోచుకుతిన్నారు. బానిసలుగా అణచివేశారు. అపై వర్గానికి ఈ కింది వర్గానికి మధ్య పోరును పక్కదారి పట్టించేందుకు ఆనాటి హిందూ, ముస్లిం భూస్వామ్య, ధనికవర్గాలు ప్రజల్లో హిందు ముస్లిం మతతత్వాన్ని తెచ్చి చీల్చాలని చూశారు. కానీ గొప్ప మత ఐక్యతతో ఆ పోరాటం సాగింది. ఆ చరిత్రను పక్కదారి పట్టించడానికి ముస్లిం పాలకుడైన నైజాం నవాబు నుండి హిందూ పాలకులు విముక్తి చేసిన దినంగా మార్చాలని ఈనాటి బిజేపీయులు సెప్టెంబర్ 17న సభలు పెడుతున్నారు. తమ మత రాజకీయాలకు ఉపయోగించుకుంటున్న శ్రీరామచంద్రుడి బంటు అయిన హనుమంతులవారు చిన్నప్పుడు సూర్యుణ్ణే మింగాలని చూసి మూతి కాల్చుకున్నాట్ట. మరి నిజం సూర్యుడైన చరిత్రనే మింగాలని చూస్తున్న వీళ్ళకు ఎక్కడ కాలుతుందో మరి! విప్లవవీరుడు భగత్‌సింగ్‌ను హిందూత్వ ప్రతినిధిగా హైజాక్ చేయబోయి బోర్లాపడ్డప్పటి మూతిపగులుడు ఇంకా గుర్తున్నట్లు లేదు. ఆనాటి తెలంగాణ వీరోచిత ప్రజాపోరాటానికి అక్షర, సాహిత్య, నవలా రూపాన్నిచ్చిన వారిలో అగ్రగణ్యులు వట్టికోట ఆళ్వారుస్వామి. వారి ప్రజలమనిషి నవల మొట్టమొదటి తెలంగాణా పోరాట నవల. కె.పి.అశోక్ కుమార్ రాసిన నవలా పరిచయం ఈ సందర్భంగా ఇస్తున్నాం.

తెలంగాణా తొలి నవల



ప్రజల మనిషి
రచన :
వట్టికోట ఆళ్వారుస్వామి,
ముద్రణ మరియు ప్రతులకు:
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
వెల : రు. 60/–;
పేజీలు : 154

జనం నుండి జనంలోకి సాహిత్యం అని నమ్మిన వ్యక్తి శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామిగారు. 1915లో నల్లగొండలో నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు పడి శ్రామిక వర్గంతో ఎదిగి ఉద్యమ చైతన్యాన్ని అందిపుచ్చుకున్నారు ఆయన. గ్రంథాలయ ఉద్యమంలోనూ, తెలంగాణా రచయిత ఉద్యమంలోనూ, దేశోద్ధారక గ్రంథమాల వ్యవస్థాపకుడిగానూ అంచెలంచెలుగా ప్రజా ఉద్యమాల్లో నాయకత్వ స్థాయికి ఎదిగారు. ఆంధ్ర మహాసభ, తద్వారా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో ఒకచేత పెన్నూ, మరో చేత గన్నూ పట్టి ప్రజల కోసం పోరాడిన వ్యక్తి. తెలంగాణా జనజీవితాన్ని, పోరాట నేపథ్యాన్ని, భాషా సౌందర్యాన్ని తన రచనల్లో నిక్షిప్తీకరించాడు. 1938లో హైదరాబాద్‌లో స్టేట్ కాంగ్రెస్ పుట్టుకకు పూర్వం తెలంగాణా వాతావరణాన్ని ఆధారం చేసుకొని దాని ప్రభావం నుండి బయలుదేరిన ఒకరిని కథానాయకునిగా తీసుకుని రాసిన నవలే "ప్రజల మనిషి".

అది దిమ్మగూడెం అనే ఊరు. అక్కడ రామభూపాలరావు అనే దొర. ఆ ఊరిని నిరంకుశంగా ఏలుతుంటాడు. ప్రతిదానికి చివరకు దొర ఇంట్లో జరిగే కార్యాలకు ఊరి ప్రజలను పీడించి డబ్బులు, వస్తువులు వసూలు చేయడమే కాకుండా ప్రజలతో వెట్టిచాకిరి పనులు చేయించుకోవడం మామూలైపోతుంది. ఈ వెట్టిచాకిరికి అగ్రవర్ణస్తులు కూడా మినహాయింపు కాకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ఆ ఊరిలో బ్రాహ్మణులు, పండితులు అయిన కంఠీరవం కుటుంబంలో, ఆయన తల్లి మోదుగాకులను తెంపుకువచ్చి ఇర్వై విస్తర్ళు కుట్టి పంపాలి. కోటయ్య ఇంట్లోని పాడి ఆవు దొర కూతురికి అరణంగా పంపాలి. ఇవన్నీ ఎందుకు ఇవ్వాలి అన్న ప్రశ్న చిన్ననాడే కంఠీరవాన్ని తొలచివేసింది. మూర్ఖుడు, అహంకారియైన దొర – ఇచ్చిన భూమిని లాక్కోవడంతో జీవనోపాధి కరువై కంఠీరవం తండ్రి కులవృత్తికి పరిమితమైనా అది గిట్టుబాటు కాదు. వయసుకు మించిన బుద్ధులు, ఆలోచనలు గల కంఠీరవం మాత్రం కులవృత్తిగా అనుకునే పనులకు వెళ్ళడానికి నిరాకరించాడు. కంఠీరవాన్ని ఆ ఇంట్లో పనికిమాలిన సోమరి అనేవారు. చిన్నతనమునందున్న చురుకుతనము, చొరవ, తెలివి, తెగింపు అన్ని శూన్యమైపోయాయని, ఏమిరాని వెంకటాచారే ప్రయోజకుడైనాడనికూడా అనేవారు. నాల్గవ తరగతి పూర్తి చేసిన కంఠీరవాన్ని చదివించే శక్తిలేక, అప్రయోజకుడైన పెద్దకొడుకు వెంకటాచార్యులకు వదిలేసి తండ్రి కన్నుమూస్తాడు. అన్న పెట్టే బాధలు పడలేక కంఠీరవం ఇల్లు విడిచిపోతాడు. నిజామాబాద్ చేరి వేదాంతాచార్యుల ఇంట్లో ఆశ్రయం పొంది అతనికి సహాయంగా వుంటూ చదువు నేర్చుకుంటాడు. విస్తృత అధ్యయనంతో, సజ్జన సాంగత్యంతో కంఠీరవం స్థానిక ప్రజాహిత జీవితంలో ప్రధాన కార్యకర్తగా పరిణితి చెందుతాడు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తాడు. అంజుమన్ ఇత్తెహాదుల్ముస్లిమీన్ పక్షమున మతపరమైన కార్యక్రమాలు పుంజుకుంటాయి. హరిజనులను మహమ్మదీయులుగా మార్చడంతో గ్రామ జీవితం తలకిందులైపోతున్న రోజులవి. దిమ్మగూడెంలో కూడా హరిజనులను మతాంతీకరించడానికి హైదరాలీ, అంజుమన్ నాయకులను తీసుకువస్తాడు. ఈ విషయం తెలిసి కంఠీరవం అక్కడికి వచ్చి వారిని ఎదిరించడంతో పోలీసులు పట్టుకొని జైలులో వేస్తారు. రామభూపాలరావు ఊరిలో ముస్లింల జనాభా పెరిగితే తన ఆధిక్యం దెబ్బ తింటుందన్న భయంతో ఆర్య సమాజీకులను గ్రామానికి పిలిపించి శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తారు. దొర తీసుకు వచ్చిన ఆర్యసమాజ ప్రచారకుడు విజయదేవు ప్రజల్లో తిరిగి, వాళ్ళ కష్టసుఖాలను తెలుసుకొని, దొరను నిలదీయ దంతో వారిద్దరికి బెడిసికొడుతుంది. విజయదేవు స్థాపించిన గ్రంథాలయం ఊరివారికి విజ్ఞానవేదికగా మారుతుంది. జైలు నుండి విడుదలైన కంఠీరవం దిమ్మ గూడేనికి చేరి అక్కడి ప్రజలను చైతన్యపరచడానికి ఉద్యమించి, బినామి పేరుతో దొర ఆక్రమించిన భూమి కేసును కోర్టుకు గుంజి ఆయనకు శిక్ష వేయిస్తాడు. అప్పుడే హైదరాబాద్‌లో స్టేట్ కాంగ్రెస్ ప్రథమ సత్యాగ్రహం ప్రారంభమవుతుంది. అందులో పాల్గొన్నందుకు కంఠీరవం మిత్రులతో సహ నిర్బంధింపబడతాడు. శిక్ష ముగించుకొని వచ్చి న దొర అధికార వర్గానికి అండగా నిలిచి గ్రామ ప్రజలపై మునుపటిలా అధికారం చెలాయించడం ప్రారంభిస్తారు. ఇలా ఈ నవల నిజాం కాలం నాటి తెలంగాణా జీవితాన్ని 1938 వరకు చిత్రీకరించగలిగింది. తదుపరి పర్యవసానాలను వారి తర్వాత నవల 'గంగు'ను చదివి తెలుసుకోవచ్చు.

ఒకప్పుడు తెలంగాణా గ్రామాలను పట్టి పీడించిన దొరల నిరంకుశత్వాన్ని, వెట్టి చాకిరిని ఈ నవల కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించింది. ఇలాంటి ప్రజా నాయకులకు అండగా నిలిచిన నిజాం ప్రభుత్వ ధోరణిని, హిందువుల అణచివేతను కూడా ప్రతిభావంతంగా వివరించగలిగింది. హిందూ భూస్వామే అయిన రామభూపాలరావుకి తోటి హిందువులే అయినప్పటికీ, అగ్రవర్ణ బ్రాహ్మణులే అయినప్పటికీ కంఠీరవం కుటుంబాన్ని సైతం తన దోపిడీకి వదిలిపెట్ట లేదన్నది నాటి తెలంగాణా దోపిడీ వర్గ చరిత్రకు నిదర్శనం. హైదరాబాద్‌లో సంఘ సంస్కరణలు చేపట్టిన ఆర్య సమాజికులు గానీ, కాంగ్రెస్ వాళ్ళు గానీ దొరకే వత్తాసు పలికి ప్రజలను సర్దుకొమ్మని హితవు చెప్పడం అంటే ఆనాడు వారు ఎవరి పక్షాన ఉన్నారో మనం తెలుసుకోవచ్చు. ఈ నవలలోని నాయకుడు కంఠీరవం ఎవరో కాదు రచయితే. ఒక విధంగా ఇది రచయిత ఆత్మకథ. మొత్తం మీద ఆనాటి తెలంగాణా జనజీవితాన్ని, తిరుగుబాటు తత్వాన్ని ప్రతిబింబించిన నవలగా "ప్రజలమనిషి"కి తెలుగు సాహిత్యంలో ఒక ప్రత్యేకస్థానముంది.

- కె.పి.అశోక్ కుమార్

అద్భుత అందాల అమర్‌నాథ్

హెచ్. రమేష్‌బాబు.



ప్రకృతి సహజ సౌందర్యానికి నెలవైనవి కాశ్మీర్ లోయలు. ఎత్తయిన పర్వతాలు, దట్టమైన హరిత వనాలు, స్వచ్ఛమైన జలప్రవాహాల నదులు, మదిని హాయిని గొలిపే ప్రత్యూష పవనాలు ఇక్కడి అందాలను మరింత ఇనుమడింప చేస్తాయి.

సృష్టికర్త తమ దేవతల విహారం కోసం కాశ్మీర్ అందాలను భువిపై అద్దారంటారు భావకవులు. ఈ ప్రశాంత వాతావరణంలోనే ప్రాచీన కాలంలో మునులు తపస్సు చేశారట.

అనంత్‌నాగ్ జిల్లా కాశ్మీర్ లోయల ధాన్యాగారం అంటారు. శ్రీనగర్, బారాముల్లాల తరువాత అంతటి పేరొందిన జిల్లా అనంతనాగ్. ఇంకా అనంతనాగ్ అంటే మనకు ముందుగా గుర్తొచ్చేది అమర్‌నాథ్ గుహ. సముద్ర మట్టానికి 5,486 మీటర్ల ఎత్తున్న అమర్‌నాథ్ పర్వతంలో ఈ గుహ ఉంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఈ అమర్‌నాథ్, పహల్‌గావ్‌కి 48 కి.మీ. దూరంలో ఉంది. పేష్‌నాగ్ నదీ ప్రవాహ కాలువలు, దేవదారు వృక్షాలతో కప్పబడిన పర్వతాలు ఒకదాని మధ్యన మరొకటి అమరినట్లు పహల్‌గావ్‌ను సహజ సౌందర్యాలకు పెట్టింది పేరుగా చెప్పుకుంటారు. ఈ పహల్‌గావ్‌లో దేవదారు అడవులు, మంచువరుచుకున్న పర్వతాలు, ఆరోగ్యకరమైన వాతావరణం పశువులు మేస్తూ కనిపించే విస్తారమైన పచ్చిక బయళ్ళు సహజమైన ప్రకృతి అందాలకు ఆనవాళ్ళు.

పహల్‌గావ్ నుండి 16 కిలోమీటర్ల దూరంలో వున్న చందన్‌వాడి పేష్‌నాగ్ పర్వతాలకు నిలయం. ఇక్కడికి 13 కి.మీ. దూరంలోని పంచతరణిలో మహాగణేశ్ శిఖరం ఉంది. ఈ పంచతరణి గుహలకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్నదే అమర్‌నాథ్. తొలుత ఈ గుహలను బుటామాలిక్ అనే ముస్లిం గొర్రెల కాపరి కనుగొన్నట్లు చెబుతారు. ఈ కారణంచేతనే ఈ అమర్‌నాథ్ ఆలయం ఆదాయంలో కొంతభాగం నేటికీ మాలిక్ వారస కుటుంబానికి అందజేస్తున్నారు.

ఒక అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక భావనతో సాగే అమర్‌నాథ్ యాత్రానుభూతి మనల్ని జీవితమంతా వెంటాడే మధుర జ్ఞాపకం.



జీవిత పరమార్థం

అంపశయ్య నవీన్

"ఈ తారణనామ సంవత్సరానికి రాజు అంగారకుడట! అంగారకుడంటే నిప్పు...రక్తం. అంగారకుడు రాజయ్యాడంటే భూమ్మీదంతా రక్తపాతమేనట! యాక్సిడెంట్లు, హత్యలు, ఆత్మహత్యలు విపరీతంగా జరుగుతాయంట...!"

"ఈ పిచ్చి జ్యోతిష్యాన్ని నువ్వు నమ్ముతున్నావా? నువ్వు నా స్టూడెంటువయినందుకు నేను సిగ్గుపడుతున్నాను."

"నమ్మటం లేదు. ఊరికినే అన్నాను. ఎటుచూసినా హత్యలూ, ఆత్మహత్యలు, రక్తపాతాలు చూస్తుంటే అలా అనేశాను...అదీకాక మా కజినొకడు అమెరికాలో ఉంటున్నాడు. వాడు ఆత్మహత్యచేసుకుని చనిపోయాడు."

"ఓ...వ్వాటే ట్రాజిడీ...మీ కజిన్ అంటే ఆ మధ్య నా వద్దకు తీసుకొచ్చావు. అతనేనా..."

"అవున్సార్... వాడేనండి... హరీష్. మీ పుస్తకాలంటే వాడికిష్టమంటే మీ వద్దకు తీసుకువచ్చాను."

"చాలా చక్కగా ఉండేవాడు. చూడంగానే వ్వాటే హేండ్సమ్ గై అనుకున్నాను."

"కానీ వాడి అందవే వాడికి శాపమైపోయింది."

"ఏమైంది" అనడిగాను.

"వాడు అమెరికా వెళ్ళి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా సెటిలైపోయాడు. ఎప్పుడూ ఏదో ఒక 3లిపనిలో ఉండిపోయి బయటిప్రపంచంతో అస్సలు సంబంధం లేకుండా ఉండేవాడు. కంప్యూటర్ ముందో, ఏదో ఒకపుస్తకం చదువుతోనో కూర్చునేవాడు తప్ప ఫ్రెండ్స్‌తో తిరగడవెూ, సినిమాలు షికార్ల కెళ్ళడవెూ అస్సలుచేసేవాడు కాదు. అప్పుడప్పుడు ఇంటర్నెట్లులో కలుసుకుంటుండేవాడిని. 'ఈ జీవితానికి అర్థమేముందిరా...ఎప్పుడో ఒకప్పుడు అందరం బక్కెట్ తన్నేసి ఈ లోకానికి గుడ్‌బై చెప్పేసి వెళ్ళిపోయేవాళ్ళమే కదా...ఆ పని ఇప్పుడే చేస్తే పోలా...?' అంటుండేవాడు."

"అంటే అతనిలో ఆత్మహత్యకు పాల్పడే మానసిక ధోరణులు మొదట్నించే ఉన్నాయన్నమాట..."

"ఇక్కడున్నంతకాలం వాడిలో అలాంటి ధోరణులు కనిపించలేదు. మేమిద్దరం ఎప్పుడూ కలిసే ఉండేవాళ్ళం. జీవితం మీద ఎంతో ప్రేమున్నవాడిలాగే కనిపించేవాడు. కాకపోతే వాడికెంతో ఇష్టమైనవాళ్ళతో తప్ప వేరేవాళ్ళతో ఫ్రెండిషిప్ చేసేవాడుకాదు. పుస్తకాలు చదవడం వాటిని డిస్కస్ చేయడం ఎక్కువగా చేసేవాడు. అమెరికా వెళ్ళినకొత్తలో వాడిని చూసిన ఆడపిల్లలందరూ వాడి అందాన్ని, కామ్ గోయింగ్‌ని చూసి వాడిని ప్రేమించామని వెంటపడ్డారట. వీడికేమో ఆడపిల్లలంటే చచ్చేంత భయం...సిగ్గు."

"తరువాతేమయ్యింది?" ఉత్సాహంకొద్దీ అడిగాను.

"కొద్దిరోజుల క్రితం వీడే ఓ అమ్మాయి ప్రేమలో పడిపోయాట్ట. ఆ అమ్మాయీ వీడు పనిచేసే కంపెనీలోనే పనిచేస్తోందిట. చూడ్డానికేం పెద్ద అందగత్తె కాదుటగానీ ఆ అమ్మాయి కూడా కొన్నాళ్ళపాటు హరీష్‌నే ఇష్టపడిందిట. ఇద్దరూ కలిసి తిరిగారు కూడా. కొన్నాళ్ళకు ఆ అమ్మాయి హరీష్‌ని వదిలేసి వేరే ఇంకొకతనితో సంబంధం పెట్టుకుని వాడితో తిరగడం మొదలెట్టిందట. అది వీడు తట్టుకోలేకపోయాడు. మా వాడిని బాగా కృంగదీసింది. తనలో ఏదో లోపం ఉండటం వల్లే ఆమె తనను కాదన్నదని వీడు గొప్ప డిప్రెషన్‌కు లోనయ్యాడు. అమెరికాలో వాడికి ఫ్రెండ్సెవరూ లేరు. నీలో ఏ లోపములేదు. ఆ అమ్మాయి నిన్ను కాదని మరొకరితో తిరగడానికి ఎన్నో కారణాలుండొచ్చు. ఇంతమాత్రానికే నువ్వు 'నాకీ ప్రపంచంలో చోటులేదు, నేనో పనికిరానివాణ్ణి అనుకోవద్దు' అని వాడిని ఒప్పించేట్టుగా ఎవరూ చెప్పలేదు. ఓ రోజు రైల్వేస్టేషన్ దగ్గరకెళ్ళి ట్రైన్‌కింద పడిపోయాడు. ఇక్కడున్న వాడి తల్లిదండ్రులకు ఎంత కడుపుకోతవుతుందో వాడూహించలేకపోయాడు. వాడు చనిపోవడానికి వారంరోజుల ముందు నాతో ఫోనులో మాట్లాడుతూ 'జీవితానికి అర్థంలేదు. మనం ఉన్నా...లేకపోయినా ఈ ప్రపంచానికి పెద్ద పట్టింపేమీ ఉండదు' అన్నాడు వాడు"

హరీష్ గురించి అంతా విన్నాక ఏంటీ కుర్రాళ్ళ ఆలోచనా తీరు అనిపించింది. అదేమాట చెబుతూ, "అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వింటేనే మనం అదోలా అయిపోతాం. కానీ ఆర్థికంగా ఎలాంటి సమస్యలు లేని ఓ యువకుడు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడటం సింప్లీ షాకింగ్. ఈనాడు చాలామంది యువకులు 'ప్రేమ' అనే ఓ భ్రమలో పడిపోయి జీవితానికి ప్రేమే సర్వస్వమనుకుంటున్నారు. నేటి సినిమాలలోనూ టీనేజీ ప్రేమను గ్లోరిఫై చేసి, మాగ్నిఫై చేసి, ఫాషనైజ్ చేసి యువత బుర్రలకెక్కిస్తున్నారు. సినిమాలో కనిపించే తరహా లవ్వు కొవ్వేగాని వాస్తవంలో కనబడదు. హరీష్ తను ప్రేమించినట్లే ఆ అమ్మాయీ ప్రేమించాలని తీవ్రంగా ఊహించాడు. అతని గురించి ఆ అమ్మాయి, ఆ అమ్మాయి గురించి అతను యేమేమొ ఊహించుకున్నారు. ఆ ఊహలకు తగ్గట్టు లేకపోయేసరికి నిరాశకు గురయ్యారు. అమె అనుకున్న ఏదో గొప్పతనం అతనిలో లేదనుకోగానే, ఇతడేమౌతాడో కూడా చూడకుండా కాదని పోయింది. హరీష్‌లో డిప్రెషన్ అతన్ని తీవ్రంగా కృంగదీసుంటుంది. మనం ఉంటే ఏం...లేకుంటే ఏం? ఈ ప్రపంచానికేం పట్టిందన్న భావం అదుపులేకుండా పెరిగిపోతుంది. అలాంటివాళ్ళకు 'ప్రపంచాన్ని నువ్వు పట్టించుకున్నప్పుడే ప్రపంచమూ నిన్ను పట్టించుకుంటుందని గట్టిగా చెప్పేవాళ్ళుండాలి. జీవితానికి అర్థాన్ని మనమే కల్పించుకోవాలి. మనం సమాజానికి చేసే సేవే మన జీవితానికి అర్థం. పదిమందికి మంచి చెయ్యడమే జీవిత పరమార్థం అనుకుని, అలాంటి యేదో ఒక మంచిపనిలో నిమగ్నమైపోతే ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన రాదు" అని వివరించాను. ❖

కాలం చెల్లిన మందులతో కళాఖండాలు

పి.సి. కేశవులు

రకరకాల రంగులను ముందరేసుకుని, కుంచె చేతబట్టుకుని ఏకంగా 25 గంటలపాటు బొమ్మలు గీయడమంటే సాధ్యమేనా? ఏకబిగిన 101 చిత్రాలను గీచి గిన్నీస్‌బుక్ వారి ప్రశంశలందుకోవడమంటే అయ్యేపనేనా? అదికూడా ఎటువంటి స్కేలునూ ఉపయోగించకుండా, రంగులేమీ కొనకుండా అద్భుతమైన రంగులు కలిగిన అన్నిరకాల బొమ్మలు గీసిన విషయాన్ని ఎవరైనా చెప్పినా మనం నమ్మగలమా? కానీ ఖచ్చితంగా నమ్మాలంటున్నారు శ్రీశైలంలోని దేవాదాయ శాఖలో పనిచేస్తున్న ప్రముఖ చిత్రకారుడు ఎ. వేలు. రంగులు అంగట్లో కొనకపోతే ఎక్కడ్నుంచి వస్తాయనుకుంటున్నారా? అక్కడేనండీ ఉండేది మతలబు. కాలంచెల్లిన మందులతో ఆయన రకరకాల రంగులు తయారుచేసి కళ్ళు చెదిరేలా బొమ్మలు గీయగలరు. పలు రకాల పురస్కారాలు అందుకోగలరు. మరి ఈయనకు ఏమీ పనీపాటా లేకుండా బొమ్మలు గీయడమే పనిగా ఎంచుకున్నారనుకుంటున్నారా? భలే వారండీ. వేలు దేవాదాయ శాఖలో కీలకమైన ప్లాన్లు, నిర్మాణ పర్యవేక్షణ కోసం నియమించబడ్డారండీ. ఎటూ ఇంతదాకా వచ్చాము. కాలం చెల్లిన మందులతో రంగులూ, ప్రపంచస్థాయి గుర్తింపూ, గిన్నీస్‌బుక్‌లో నమోదు వంటి వాటిని వేలు ఎలా సాధించారో తెలుసుకుందామా...

చిత్తూరు జిల్లాలోని కుగ్రామమైన వెన్నంపల్లిలో వేలు జన్మించారు. తిరుపతిలోని ఎస్వీ శిల్పకళాశాలలో శిల్పశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. అలోపతి, ఆయుర్వేదం మందులను కలిపి కొంగొత్త రంగులను సృష్టించి చిత్రకళలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. శిల్పకళలో మిక్కిలి అనుభవాన్ని గడించారు. జపాన్‌లో జరిగిన డిజైన్ పోటీల్లో వేలు గీచిన " నిప్పు" అనే చిత్రం ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది ఒకాసాలో ప్రదర్శించబడింది. దీంతో ఆయనకు పెద్ద గుర్తింపు లభించింది. 1975 సంవత్సరంలోనే శిల్పకళాశాలలో అధ్యాపకులుగా చేరి తనతోపాటూ తన శిష్యులకూ జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా చేశారాయన. వేలు ప్రతిభను గుర్తించిన దేవాదాయ శాఖవారు గుంటూరు, నెల్లూరు, తిరుపతి మొదలగు చోట్ల ఆలయ నిర్మాణ పర్యవేక్షకులుగా నియమించారు. హైదరాబాదు హుసేన్ సాగర్‌లో ఏర్పాటు చేసిన బుద్ధ విగ్రహం తయారీలో ఆయన కూడా ఒక పర్యవేక్షకుడే. అప్పటికే కీర్తి గడించి, లలిత కళా అకాడమీ నిర్వహించిన పోటీలో తాను తయారు చేసిన శిల్పాలు, చిత్రాలను ప్రదర్శించి ప్రముఖుల ప్రశంసలందుకున్నారు. ఒక వైపు తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ ఇలా కాలం చెల్లిన మందులతో పలు రకాల రంగులు తయారు చేస్తూ, మంచి అర్థాలనిచ్చే బొమ్మలు గీస్తూ తనకు దొరికే విరామ సమయాన్ని అతి జాగ్రత్తగా ఉపయోగించుకునేవారు. ఆగమ శిల్ప వాస్తుశాస్త్రం, శిల్పకళ, చిత్రకళలపై ఆయన చేసిన రచనలు పలు పత్రికల్లో అచ్చయ్యాయి. శిల్పశాస్త్రం, చిత్రకళలకు సంబంధించి వేలు రేడియో ప్రసంగాలు కూడా చేస్తుంటారు. ఆగస్టు 9వ తేదీన తేజా టీవిలో వీరి చిత్రకళా కృషి గురించి ఇంటర్వ్యూ కూడా ప్రసారమయ్యింది.

ఇటీవల నిరంతరంగా 25 గంటలపాటు చిత్రకళలో ప్రతిభ కనబరచి గిన్నీస్‌బుక్ రికార్డులో పేరు నమోదు చేయించుకున్న వేలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వారా ఉగాది పురస్కారం అందుకున్నారు. గిన్నీస్‌బుక్ రికార్డుకోసం చేసిన కార్యక్రమంలో కాలంచెల్లిన మందులతో తయారు చేసిన రంగులను ఉస్మానియా వైద్యశాలకు చెందిన డాక్టర్ ప్రభాకర్ వేదికపై అధికారికంగా పరిశీలించారు. పరిశీలకులుగా జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పి. ఆర్. రాజు, చిత్రకారులు డాక్టర్ పి. నాగేశ్వరరావు వంటివారు సాంప్రదాయ శిల్పకళాకారులుగా, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. వారు వేలు ప్రతిభను గుర్తించి గిన్నీస్‌బుక్ వారికి నివేదిక సమర్పించారు.

శిల్పకళా రంగంలో వేలు చేసిన కృషికి గానూ "శిల్పకళాబ్రహ్మ, శిల్పకళా శిరోమణి, ఔషదకళా శిల్పి" వంటి బిరుదులేగాకుండా వాస్తుశాస్త్రానికి సంబంధించి "అన్వేషి" అనే బిరుదు కూడా వేలుకు లభించింది. ఇన్ని వైవిధ్యమైన లక్షణాలు కలిగిన ఆయన చిత్రలేఖనంలో స్టేట్‌బోర్డు వారు నిర్వహించిన డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పూర్తిచేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో బియ్యే పూర్తిచేసి ఉస్మానియా యూనివర్సిటీలో ఎంయే ప్రథమశ్రేణిలో పట్టభద్రులయ్యారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతున్న నేటి సమయంలో తన చిత్రాల ద్వారా శాంతిని నెలకొల్పేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. ✤

మదర్ ఇండియా

విశ్వశాంతికై పరితపించ మదర్
నిత్యనవగీత నిర్మల హృదయ సాగర్
గుడిసెవాసుల గుండెలలో నిద్రించిన మదర్
దేశమాత ఒడిలో ఒదిగిన ప్రేమ మిత్రర్
చల్లని చూపులు మదర్ థెరిస్సా తల్లి
నిర్మల హృదయ సంజాత కల్పవల్లి
ప్రేమానురాగాలు పండించిన పాలవెల్లి
అజరామర ప్రేమను పంచిన అనురాగవల్లి
ఎందరో అనాథలకు అమృతమూర్తి
మరెందరో పేదలకు ప్రేమమూర్తి
ఎందరెందరో రోగులకు మాతృమూర్తి
అందరికీ ప్రేమను పంచిన దేవతామూర్తి
ఆకలిగొన్న వారిని అక్కున జేర్చుకొనిన
ఆపదలో నున్న వారిని ఆర్తితో ఆదరించిన
అష్టకష్టాలలో తల్లడిల్లే వారికి కరమందించిన
పాలికై గుక్కపెట్టే పసిపాపలకు అమృతం పంచిన
మానవత్వం మూర్తీభవించిన అమ్మ
అమ్మలకు అమ్మయై విరాజిల్లిన థెరెసమ్మ
భారత జాతికే అమృతవర్షిణి ఎగ్నేసమ్మ
అనన్యకీర్తి నార్జించిన కరుణామూర్తి సెయింట్ థెరెసమ్మ
విధివంచితుల పాలిటి ప్రత్యక్ష దైవం
మోడుబారిన జీవితాలకు వెన్నెల స్వరూపం
క్షతగాత్రులకు ప్రేమామృత దేవాలయం
దీనజనుల పాలిటి నిత్య దయాసాగరం
మదర్ థెరిస్సా అనంతదూర ప్రయాణం
తిరిగిరాని అమ్మ నిర్మల నిజస్వరూపం
మరిచిపోదామన్నా మరువలేని నిత్యసత్యం
ఆమె పంచిన ప్రేమామృతం నిత్యసజీవ శిల్పం.

(సెప్టెంబర్ 5, మదర్ థెరిస్సా వర్ధంతి)

- వడ్లమాను వెంకటేశ్వర్లు

న్యాయసలహాలు

జి.ఎల్.నరసింహారావు, హైకోర్టు న్యాయవాది

నా పేర ఎప్పటికి మారుతుంది?

నేను 13 సంవత్సరాల క్రిందట ఇల్లు జాగా తీసుకున్నాను. ఇప్పుడు ఒకతను ఈ భూమి పట్టా నా పేరు వుంది అని నాపై కేసు వేసినాడు. 12 సంవత్సరాల 5 నెలల నుండి ఇంటిపన్ను కడుతున్నాను. ఇ.సి. కూడా తీసుకున్నాను. నాకు అమ్మిన వారి పేర్లు తప్ప ఇంక ఎవ్వరి పేరు లేదు. మరి మేము తీసుకున్న భూమి (ఇల్లు జాగ) ఎన్ని సంవత్సరాలకు మా పేరు మీద అయితది? దయచేసి వివరాలు తెలుపగలరు. కేసు గూర్చి అద్వకేటును పెట్టుకోవాలా? తెలియచేయగలరు.

– ఎ.శ్యామ్, హన్మకొండ.

మీరు 13 సంవత్సరాల క్రితం కొన్నానని అన్నారు. అది రిజిస్టర్ దస్తావేజా లేదా అన్నది చెప్పలేదు. మీరు చాలాకాలం తాత్సారం చేసినట్లు కనబడుతోంది. రిజిస్టర్ దస్తావేజ్, ఇంటిపన్ను రశీదులు మీ అధీనంలో ఉన్నట్లు, 12 సంవత్సరాల రశీదులు చూపించగలిగితే మీకు "అడ్వర్స్ పొజీషన్" వర్తిస్తుంది. మీరు కొన్నప్పడు ఏమైనా లింకు డాక్యుమెంట్లు వున్నాయా;? ఈ వ్యక్తి ఎలా వస్తున్నాడు అన్నది మీరు స్పష్టం చేయలేదు. అతనికున్న హక్కు పట్టా అంటున్నారు. మీరు ఇ.సి. తీసుకున్నప్పడు లేనిది ఇప్పడతడు ఎలా వస్తున్నాడు? ఏది ఏమైనా మీరు ఆ దావాలో న్యాయవాదిని పెట్టుకుని వాదించుకోవాల్సి వుంటుంది. మీరు తీసుకున్న భూమికి చెందిన అధికారుల వద్దకెళ్ళి తగు విధంగా అర్జీ పెట్టుకోకుండా ఎన్ని ఏండ్లయినా మీ పేరు మీద కాదు.

మీ డబ్బులు రాబట్టుకోవచ్చు

నేను ఒకతనికి 15 వేల రూపాయలు ఆటో కొనుక్కొనే నిమిత్తం అప్పు ఇచ్చాను. ఆటో కాగితాలు ఇస్తాను అని మోసం చేసి తరువాత నోటు రాశాడు. ఆ 15 వేలు రెండు నోట్లు 10, 5 వేలుగా రాశాడు. తర్వాత ఎప్పుడు అడిగినా డబ్బులు ఇస్తాను అని చెప్పుకొంటూ వచ్చాడు కాని ఇవ్వలేదు. ఇప్పుడా టైమ్ అయిపోతుంది. ఈ లోపుగా అతనికి ఒక స్థలం వుంది. ఆ స్థలం తనఖా ఇంకొకరికి పెట్టాడు. నేను ప్లీడరు గార్ని కలుసుకుని ఏమి చేస్తే బాగుంటుందో ఆలోచించాను. లాయర్ నోటీసు పంపారు. తనఖా చెల్లుతుందా? నేను కోర్టులో దావా వేస్తే డబ్బులు వస్తాయా? అతని ఇల్లు అతని పేరే వుంది. దీనికి తగిన న్యాయ సలహా చెప్పగలరు.

– లంకలపల్లి నాగేశ్వరరావు, అలంపురం, ప.గో.జిల్లా

మీరు అతనికి ఇచ్చిన డబ్బులకి ప్రాంసరీ నోటు ఉంది కావున మీ డబ్బులు ఎక్కడికి పోవు. మీరు గడువు తీరే లోపుననే కోర్టులో దావా దాఖలు చేయాల్సి వుంటుంది. మీరు ప్లీడర్‌ని సంప్రదించారు కావున దావా వేయండి. తనఖా ఎవరు పెట్టినా మీ పద్దుకు సంబంధించి తక్కువ మొత్తమే కాబట్టి రాబట్టుకోవచ్చు. పైగా ఇల్లు కూడా ఉందంటున్నారు. కావున మీరు డబ్బులు రాబట్టుకోగలుగుతారు.

మైనార్టీ రిజర్వేషన్

హైకోర్టులో మైనార్టీ రిజర్వేషన్ కేసు వాదోపవాదాలు జరిగి తీర్పు రిజర్వులో వుంది. ఎన్ని రోజుల వరకు తీర్పు రిజర్వులో వుంచవచ్చు.

– ఎండి.సర్వర్, గాంధీనగర్, గోదావరిఖని.

ఇన్ని రోజుల్లో తీర్పు చెప్పాలి అనేది ఏమి లేదు. హైకోర్టులో పని వత్తిడి ఎక్కువ. అంతేకాకుండా ఆ కేసు అయిదుగురు జడ్జీల ధర్మాసనం ముందుంది. ఆ న్యాయమూర్తులు తీర్పు రాయడమైన తదుపరి తీర్పు వెలువడుతుంది. బహుశా ఈ నెలలో రావచ్చును.

మీరు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయవాదులు సలహాలు ఇస్తారు. ఈ సమస్యలతో సతమతమయ్యే పాఠకులు తమ ప్రశ్నలను ప్రజాశక్తికి పంపిస్తే వీలువెంబడి న్యాయవాదుల సమాధానాలు ప్రచురిస్తాము.

చిరునామా :

న్యాయసలహాలు

ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి దినపత్రిక,
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్ – 20

శనగపప్పు మిక్చర్



కావలసిన వస్తువులు:

పచ్చి శనగపప్పు	:	ఒక గ్లాసు
ఉల్లిపాయ కారం	:	ఒక స్పూన్
నూనె	:	50 గ్రాములు
ఉప్పు	:	తగినంత

తయారు చేసే విధానం:

శనగపప్పు ఒక గంట ముందుగా నీళ్ళలో నాన పెట్టాలి. పొయ్యి మీద బాండీ పెట్టి నూనె పోసి కాగనివ్వాలి. కాగిన తరువాత నానిన శనగపప్పు వేసి బాగా వేయించి, దేవి పక్కన పెట్టుకోవాలి. వాటిలో ఉప్పు, కారం కలపాలి. ఇవి కరకరలాడుతూ బాగుంటాయి.

క్యారెట్ లడ్డూ

కావలసిన వస్తువులు:

క్యారెట్ తురుము	:	రెండు కప్పులు
పచ్చికొబ్బరి తురుము	:	అర కప్పు
పాలు	:	అరకప్పు
పంచదార	:	ఒక కప్పు
నెయ్యి	:	చిన్న నేతి గిన్నెడు
ఏలకుల పొడి	:	ఒక టీ స్పూన్
పల్లీలు (వేరుశనగ పప్పు) పలుకులు	:	పావు కప్పు

తయారు చేసే విధానం:

కొంచెం నెయ్యి వేడిచేసి బాండీలో క్యారెట్ తురుమును వేసి రెండు నిముషాలు కొంచెం వేయించాలి. అందులో పాలుపోసి ఉడికించాలి. క్యారెట్ కొంచెం ఉడికిన తరువాత కొబ్బరి, పంచదార వేసి ఉడికించాలి. గట్టి పడుతుండగా మిగతా నెయ్యి కూడా వేయాలి. అది ముద్దలా వచ్చి నెయ్యి పైకి తేలేటప్పుడు వేయించి పెట్టుకున్న వేరుశనగ పప్పు పలుకులు, ఏలకుల పొడి వేసి కలిపి దించాలి. కొంచెం చల్లారనిచ్చి వుండలు కట్టుకోవాలి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలం స్నేహం చెయ్యాలని వుందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్ ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: **కలం స్నేహం**, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : ఓరు హారిక
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
హాబీలు: ప్రజాశక్తి, ముఖ్యంగా ఆదివారం అనుబంధం చదవడం.
లక్ష్యం: డాక్టర్ కావడం.
చిరునామా:
ఓరు హారిక, డాటరాఫ్ డా॥ నగేష్‌రెడ్డి,
పెద బ్రాహ్మణ వీధి,
టెక్కలి, శ్రీకాకుళం.
పిన్: 532 201.

పేరు : కోట సురేష్‌బాబు
వయసు : 14 సం॥
చదువు : 8వ తరగతి
హాబీలు: క్రికెట్ ఆడటం, ప్రజాశక్తి చదవడం, వ్యాయామం చేయడం.
చిరునామా:
కోట సురేష్‌బాబు,
8వ తరగతి,
తాటిపూజి (గ్రా), వైరా (మం),
ఖమ్మం. **పిన్:** 507 105.

పేరు : బందాపు తిరుమలరావు
వయసు : 17 సం॥
చదువు : 10వ తరగతి
హాబీలు: ప్రజాశక్తి ఆదివారం అనుబంధాన్ని అందరికీ చూపించి చదివించడం, కలంస్నేహం.
చిరునామా:
బందాపు తిరుమలరావు,
ప్రతిభ కాలేజీ/స్కూల్,
భాస్కర్ బిల్డింగ్,
కాశీబుగ్గ, శ్రీకాకుళం.

పేరు : కొమరపూరి అంజలీదేవి
వయసు : 11 సం॥
చదువు: 7వ తరగతి
హాబీలు: ఆటలు ఆడటం, చదవటం, టీవీ చూడటం.
చిరునామా:
కె.అంజలీదేవి,
డాటరాఫ్ నూకరాజు,
డోర్ నెం: 3-19-2(2),
సుబ్బారావుపేట,
తాడేపల్లిగూడెం. **పిన్:** 534 101.

పేరు : జగర్లపూడి లక్ష్మీఫణీంద్ర
వయసు: 7 సం॥
చదువు: 3వ తరగతి
హాబీలు: చదవటం, పాటలు పాడటం, ఆటలు ఆడటం, డాన్స్ చేయటం.
చిరునామా:
జె.లక్ష్మీఫణీంద్ర,
డాటరాఫ్ అనసూయ,
డోర్ నం: 5-1-70,
తులసీనగర్,
నల్గొండ.

పేరు : కె.కిరణ్
చదువు: 10వ తరగతి
హాబీలు: ప్రజాశక్తి చదవటం, టీవీ చూడటం, క్రికెట్ ఆడటం
చిరునామా:
కె.కిరణ్,
సన్నాఫ్ బక్కయ్య,
డోర్ నం: 12-211 ఎ/1,
కల్వకుర్తి (పోస్ట్ & మం),
మహబూబ్‌నగర్.
పిన్: 509 324.

పేరు : మేరుగు దొరబాబు రెడ్డి
వయసు: 6 సం॥
చదువు: 2వ తరగతి
హాబీలు: చదవటం, డ్రాయింగ్ వేయటం.
లక్ష్యం: కలెక్టర్ కావటం
చిరునామా:
ఎం.దొరబాబురెడ్డి,
సన్నాఫ్ తిరుపతిరెడ్డి & శ్రీదేవి,
కుమ్మరిపేట వీధి,
బారువ, శ్రీకాకుళం.
పిన్: 532 263.

పేరు : జి.మమత
వయసు : 9 సం॥
చదువు: 5వ తరగతి
హాబీలు: టీవీ చూడటం, డాన్స్ చేయటం, చదవటం.
చిరునామా:
జి.మమత,
డాటరాఫ్ వెంకట్‌రావు,
చిట్టిగిద్ద (గ్రా),
రంగారెడ్డి.